ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 04, జనవరి 2023 16 పేజీలు



## సింగరేణి ఆల్‌టైం రికార్డు డిసెంబర్ నెల ఒక్కటే

- సింగరేణీయులకు సీఎండి శుభాకాంక్షలు




16లో...






# అశ్వారావుపేటలో.. చతుర్ముఖ పోటీ

పొంగులేటి గూటినుంచి ఖాయమైన జారె
కట్రంకు ఆ పెద్దాయన అశీస్సులు
మిగిలిందిక "తాటి" సంగతే
భీకరపోరు తప్పేట్టు లేదు

## ఎవరు గెలిచినా స్వల్ప ఆధిక్యమే

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :**

ఉపోద్ఘాతం లేకుండా నేరుగా విషయంలోకి వచ్చేస్తే..,తెలంగాణా ఏర్పడ్డనాటినుంచీ అశ్వారావుపేట ఎంఎల్‌ఏ స్థానానికి విసుగులేని పోరు సాగిస్తున్న "జారె.ఆదినారాయణ", మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి.శ్రీనివాసరెడ్డి శిబిరపు అభ్యర్థిగా ఖరారైనట్లే. మొన్న ఒకటో తారీఖు ఖమ్మంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో స్వయంగా పొంగులేటే ఈ విషయాన్ని ధృవీకరించారు. జిల్లాలోని 10 స్థానాల్లో తమ వాళ్ళుంటారని ఆయన చెప్పడంతో, జారెకి ఓ రకంగా ఈసారి మంచి ఛాన్సే అనుకుంటున్నారందరూ. ఆర్థిక, అంగ బలాలు పుష్కలంగా ఉండబోతున్నాయనడానికి మొహమాటపడక్కర్లేదు. ఐతే సమస్యల్లా వీరు ఏపార్టీ నుంచి ? అనేదే. ఇందుకూ ఆసక్తికర ఊహాగానాలు హల్‌చల్ చేస్తున్నాయి. షర్మిల (వైఎస్ఆర్) నీడలో రసవత్తర రాజకీయం మనం చూడబోతున్నామనేది ఆ పుకార్ల సారాంశం. ఈ ఆలోచనలకు (అవి పుకార్లే అయినప్పటికీ) ఒక హేతుబద్ధత ఉన్నది. 2014లో తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన తొలి ఎన్నికల్లో ఆనాడు టిఆర్ఎస్ ప్రభ దేదీప్యమానంగా వెలిగిపోతున్న స్థితిలో "పొంగులేటి.శ్రీనివాసరెడ్డి" నేతృత్వంలో ఖమ్మం జిలావ్యాప్తంగా 3ఎంఎల్‌ఏ స్థానాలతో పాటు, ఎంపి స్థానాన్ని కూడా కైవసం చేసుకున్న చరిత్ర వైఎస్ఆర్

సాధారణ ఎన్నికల వేడి క్రమేపీ రాజుకుంటున్నది. అన్ని రాజకీయ పార్టీలూ...వ్యూహ ప్రతివ్యూహాల్లో తలమున కలవుతున్నాయి. ముసుగు పందాలు కాదిప్పుడు. ఏ రంగుల పుంజులు బరిలో పెట్టబోతున్నారో దాదాపు తేలిపోయినట్లే.

2లో





2లో..

# పోటీ పరీక్షలకు సమాయత్తం

నోటిఫికేషన్‌ల జారీతో ప్రిపరేషన్‌లో
నిమగ్నమైన నిరుద్యోగులు
కోచింగ్ సెంటర్ల బాట
పట్టిన యువత

**ఖమ్మం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్స్ జారీ చేయడంతో నిరుద్యోగ యువతీ యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కటిగా నోటిఫికేషన్స్ ఇస్తుండడం తో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. కొంత కాలంగా ప్రైవేట్, పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తున్న వారంతా దరఖాస్తులు చేయడం, ప్రిపేరవడంలో నిమగ్నమయ్యారు. అవకాశాలు ఉన్న వారు కోచింగ్‌లకు వెళ్తుండగా మరి కొందరు పోటీ పరీక్షల మెటీరియల్‌ను సమకూ ర్చుకుని ఇళ్ల వద్దనే ప్రిపేర్ అవుతున్నారు



# తీరుమారదా..?

అనుమతులు లేకుండా యథేచ్ఛగా
షోరూంల నిర్మాణం
పట్టించుకోని అధికార యంత్రాంగం
నిర్మాణానికి అక్రమ
ఇసుక వినియోగం
రాత్రి సమయంలో
ఇష్టారాజ్యంగా ఇసుక తోలకాలు
నిద్రావస్థలో మండల
రెవెన్యూ అధికారులు



**పాల్వంచ, ప్రభాతవార్త:**

నూతన జిల్లాల ఏర్పాటుతో మారుమూల ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాలు, జిల్లా కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నాయో లేదో తెలియదు కానీ రియల్టర్లు, అక్రమార్కులు, కబ్జాదారులు, కొంచెం పలుకుబడి ఉన్న వారు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రౌడీ షీటర్లు మాత్రం బాగానే అభివృద్ధి చెందుతున్నారనే చెప్పక తప్పడం లేదు. ఎందుకంటే జిల్లా కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం ఏర్పాటు కావడంతో సమీపంలో ఉన్న భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో భూ కబ్జాలు ఎక్కువయ్యాయి. దీనికితోడు

2లో..

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానాలు




వివరాలు లోపలి పేజీల్లో..

# పేటలో చతుర్ముఖ పోటీ

(మొదటి పేజీ తరువాయి..)

పార్టీకి ఉన్న సంగతిని విస్మరించరాదు. ఈ పరిస్థితుల్లో అశ్వారావుపేట ఎంఎల్ఎ పదవిని కూడా ఈ పార్టీ దక్కించుకున్నది. అభ్యర్థి తాటి.వెంకటేశ్వర్లుకి 49వేల546 ఓట్లు పోలయి 930 మెజారిటీతో ఎంఎల్ఎ అయ్యారు. వైఎస్ఆర్ అంటే కాంగ్రెస్-కాంగ్రెస్ అంటే వైఎస్ఆర్..,ఈ విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆ భావోద్వేకంతోనే తాటి గెలుపు సాధ్యమైంది. ఇక్కడ ఇంకో ఆసక్తికర విషయాన్ని చెప్పుకోవాలి. ఆ 2014 ఎన్నికల్లోనే కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన నాటి తాజామాజీ ఎంఎల్ఎ వగ్గెల.మిత్రసేనకు కేవలం 15101 ఓట్లు మాత్రమే పడ్డాయి. తాటి-మిత్రసేన వీళ్ళిద్దరి ఓట్లను కలిపితే మొత్తం 54వేల 647 ఓట్లన్నమాట. మొత్తం పోలైన ఓట్లలో ఇది 50శాతానికి పైమాటే. అంటే కాంగ్రెస్-వైఎస్ఆర్ అభిమానం కలగలిసి



అంత బలం కనిపించింది. ఇదేదో గాలిమాటలు కావు. పక్కా పోలింగ్ గణాంకాలు. కాబట్టి ఖచ్చితంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరిగి మళ్ళీ ఇన్నేళ్ళకు అదే వైఎస్ఆర్ వేదికద్వారా తన సత్తా చాటబోతున్నారనేది తాజా ఊహాగానాలకు నేపథ్యంగా కనిపిస్తున్నది. 2014 తరువాత తొమ్మిదేళ్ళు గడిచాక కూడా ఆనాటి పరిస్థితులే ఉంటాయా అంటే ఉంటాయని గ్యార ంటీ ఎవ్వరూ ఇవ్వలేరు. కాకపోతే పొంగులేటి వ్యక్తిగత ప్రతిష్ఠ ఇక్కడ చాలా ప్రధానం. ఆ అంశాన్ని అంత తేలిగ్గా కొట్టిపారేయడం అంచనాలను అందుకోలేకపోవడమే.

### అధికారిక టిఆర్ఎస్ సంగతేంది ?

కారు గుర్తుకి సిట్టింగ్ ఎంఎల్ఎ మెచ్చా.నాగేశ్వరరావు దాదాపు ఖాయమే. ఈయన పరిస్థితి ఎలా ఉంటుందనే విషయాన్ని విశ్లేషిస్తే..,2014-2018 ఈ రెండు ఎన్నికల్లోనూ ఆయన తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేశారు. 2014లోనేమో 48వేల616 ఓట్లు..,2018లో (కాంగ్రెస్ సహా పలు మిత్రపక్షాల మద్దతుతో) 61124 ఓట్లను మెచ్చా సాధించారు. దీన్నిబట్టి చూస్తే తెలుగుదేశానికి 45వేలకు పైగానే సాంప్రదాయ ఓట్లు ఉన్నాయనేది కాదనలేనిది. అందువల్ల ఆయనకు గౌరవప్రదమైన ఓటింగ్ సరళి సొంతమైంది. మరి ఇప్పుడు నాగేశ్వరరావు టిఆర్ఎస్ అభ్యర్థిగా రూపాంతరం చెందారు. ఈ అంశాన్ని కూడా పరిశీలిద్దాం. 2014లో ప్రత్యేక తెలంగాణా ఏర్పడ్డాక జరిగిన రెండు సాధారణ ఎన్నికల్లో 2014లో ఈ పార్టీకి కేవలం 13వేల127 ఓట్లు మాత్రమే వచ్చాయి. కానీ 2018 ఎన్నికలప్పుడు మాత్రం నాటి టిఆర్ఎస్ అభ్యర్థి తాటి.వెంకటేశ్వర్లుకి అత్యధికంగా 48వేల007 ఓట్లు రావడం విశేషం. ఇదెలా సాధ్యపడిందంటే.., ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సహజంగా ఉన్నటువంటి (దీనికీ 45వేల పైచిలుకు రికార్డయింది) ఓట్లలో 60శాతానికి పైగా ఉమ్మడి అభ్యర్థిగా నిలిచిన మెచ్చా.నాగేశ్వరరావుకి దక్కకుండా..,ఈపార్టీ ఓటే పెద్దఎత్తున క్రాసయి (మిత్రధర్మం సాగలేదు), అవన్నీ తాటి.ఖాతాలో (టిఆర్ఎస్ ఖాతాలో) వచ్చిపడ్డాయనేది ఖచ్చితమైన అంచనా. అందువల్ల ఆ బలమంతా టిఆర్ఎస్దే అనుకోవడం కూడా తప్పనే అంచనాలున్నాయి. ఆనాటి పరిస్థితిలాగానే ప్రస్తుతం మెచ్చా.నాగేశ్వరరావు ఎంఎల్ఎ గా సంపాదించుకున్న మంచితనమేదైనా పనిచేసి..,ఈ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఓటుశాతాన్ని పెంచుతుందేమో చూడాలనేదే అందరూ అనుకుంటున్నది.

### కట్రం స్వామి గురించి ఇదివరకే చెప్పాం :

తెలుగుదేశం నుంచి కట్రం స్వామి అభ్యర్థిత్వం ఖరారైపోయింది. ఆయన ఇప్పటికే తన ఎన్నికల ప్రచారాన్ని మొదలెట్టేశారు. పొరుగునున్న ఆంధ్రాలోని టిడిపి ప్రముఖుల అండదండలతో పాటు..,తెలంగాణా ప్రాంతానికి చెందిన ఓ “అగ్రజుడి” అశీస్సులు కూడా దండిగా ఉన్నాయనే ప్రచారం సాగుతున్నది. మొన్న ఖమ్మం చంద్రబాబు సభకి జనాన్ని తరలించేప్పుడు కూడా టిఆర్ఎస్లోనే కొనసాగుతున్నట్టు నటిస్తున్న బలమైన ప్రముఖులు కూడా ఆర్థికసాయమందించినట్లు లోలోపల ప్రచారం జరుగుతున్నది. ఆ “అగ్రజునికి వ్యతిరేకంగా వ్యక్తిగత ధూషణ” చేసిన మాజీ ఎంఎల్ఎ విజయాన్ని అడ్డుకోడానికి ఉన్న అన్ని దారులనూ వాడుకోవాలని ఇప్పటికే తీర్మానం చేసినట్లు చెబుతున్నారు. క ట్రం స్వామిని ఎంఎల్ఎ చేయడానికి చాలాశక్తులు చేతులు కలుపుతున్నాయి. పదునైన వ్యూహాలను రచిస్తున్నాయి. చివరికి ఏం జరుగుతుందో కాలమే చెప్పాలి కానీ..,వీళ్ళ ప్రయత్నాలు మాత్రం చాలా చురుగ్గా కొనసాగుతున్నాయి.

### కాంగ్రెస్ అభ్యర్థిగా తాటి వెంకటేశ్వర్లు :

ఇప్పటివరకైతే కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది తేలలేదుగానీ, చివరికి తాటి.వెంకటేశ్వర్లు తప్పకపోవచ్చనే అభిప్రాయాలున్నాయి. ప్రస్తుతం నియోజకవర్గంలో ఈ పార్టీ వర్గ విబేధాలతో నలిగిపోతున్నది. భట్టి-రేవంత్ అనుకూల వ్యతిరేక గ్రూపులుగా ఒకరిపైమరొకరు విమర్శలు చేసుకుంటున్నారు. సంస్థాగత ఎన్నికల్లో క్యాడర్మధ్యన ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఐతే ఎన్నికల నాటికి అన్నీ సర్దుకుంటాయని సీనియర్లు ధీమావ్యక్తం చేస్తున్నారు. అన్నిరకాలుగా సమర్థుడైన తాటికే అవకాశం ఇవ్వాలని కొందరు..,ఎప్పటినుంచో పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న స్థానికుల్లో ఎవరికో ఒకరిని నిలబెట్టాలని మరికొందరు, ఇలా పరస్పర విభిన్న ధోరణులతో పార్టీకి మనశ్శాంతి లేకుండా చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ నుంచి అభ్యర్థి ఎవరవుతారనే దాంట్లో స్పష్టత ఇప్పటికైతే లేదు. కాకపోతే పొంగులేటి రంగంలో ఉంటే..,వైఎస్ఆర్ ప్రబావముండే ఈ క్యాడర్ చెదిరిపోకుండా ఉంటుందా అనేదే అందరి మెదళ్ళనీ తొలిచేస్తున్న ప్రశ్న. ఏతావాతా చెప్పేదేమంటే ఈ నలుగురు బలమైన అభ్యర్థుల మధ్య పోటీ చాలా బలంగా ఉండబోతున్నది.

# పోటీ పరీక్షలకు సమాయాత్తం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, యూనివర్సిటీలలో కష్టపడి చదువుతూ డిగ్రీలు పొందుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేక ప్రైవేట్ రంగంలో పనిచేయాలంటే ఇబ ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. ఏదో ఒక పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉద్యోగ అవకాశాలు దొరకక ఉపాధి అవకాశాలతోనే సరిపెట్టుకుంటున్నారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న వారు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పర్మినెంట్ ఉద్యోగాలు ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ ఉద్యోగాలను వదులుకుని కొందరు, సెలవులు పెట్టుకుని మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు సైతం పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు సమాయాత్తం అయ్యారు. సెలవులు కూడా పెట్టుకుంటున్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరణ అవుతుందో లేదో అనే సందేహంతో ముందు జాగ్రత్త చర్యగా పోటీ పరీక్షలు రాయాలని నిర్ణయించుకున్నారు. ఎలాగైనా ప్రతిభను చాటుకుని ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. అప్పు తెచ్చి అయినా సరే కోచింగ్కు వెళ్లి పోటీ పరీక్షల్లో మెరిట్ సాధించాలనే దృఢ నిశ్చయంతో కొందరు నిరుద్యోగులు ముందుకు సాగుతున్నారు. కొంత కాలంగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయకుండా కాలయాపన చేసింది. నిరుద్యోగులు, విదా ్యర్థి, యువజన సంఘాల నాయకులు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఎన్నో ఆందోళనలు చేపట్టారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా ముందు చూపుతో నిరుద్యోగ సమస్య తీర్చాలనే ఉద్దేశ్యంతో కొన్ని నోటిఫికేషన్లు కూడా జారీ చేసింది. నిరుద్యోగులు ధరఖాస్తులు చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి గాను రాష్ట్ర వ్యాప్తంగా 42,293 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసింది. 2022 మార్చిలో ముఖ్యమంత్రి కెసిఆర్ 80 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించిన



సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొలువుల భర్తీకి నోటిఫికేషన్లు ఒక్కొక్కటిగా జారీ చేస్తున్నారు. పోలీస్ నియామకాలు, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్, మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు నోటిఫికేషన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాదిలో పోటీ పరీక్షలు నిర్వహించి నియామకాలను చేపట్టనున్నారు. తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు సైతం వివిధ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 12 వేల వరకు పోస్టులను భర్తీ చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తుంది. వారం, పది రోజుల్లో నోటిఫికేషన్లు కూడా జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతే కాకుండా టిఎస్పిఎస్సి లెక్చరర్లు, ఎఎంవిఐ, లైబ్రేరియన్, అకౌంటెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసింది. పురపాలక పట్టణాభివృద్ధిశాఖ, ఇంటర్ విద్య కళాశాల విదా ్యవిభాగం పరిధుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను నింపేందుకు నోటిఫికేషన్లు జారీ చేసింది. శాఖల వారీగా ఖాళీ పోస్టుల వివరాలను ఆయా శాఖల వెబ్సైట్లో ఉంచారు. దీంతో నిరుద్యోగులంతా ఒక్కసారిగా ప్రిపరేషన్కు సిద్ధమవుతున్నారు. వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోకుండా జీవితంలో స్థిరపడాలనే ఉద్దేశ్యంతో ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించాలనే లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధం కావడంలో భాగంగా పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు.



# తీరుమారదా..?

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కేంద్రం సమీపంలోనే పలు కంపెనీలు తమ షోరూంలను కూడా ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తున్నాయి. అయితే అసలు అధికారుల వద్ద అనుమతులు తీసుకోకుండానే దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లోనే కాదు పంచాయతీల్లో కూడా అక్రమార్కుల ఆగడాలకు చెక్ పడటం లేదు. అయితే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. పేదవాడు ఇల్లు కట్టుకుంటున్నాను అనుమతులు ఇవ్వండి... ఇంటి నంబర్, విద్యుత్ మీటర్ ఇప్పించండి అంటూ దరఖాస్తులు చేసుకుంటే అన్ని పత్రాలు కావాలి.. అవి ఇవి అంటూ ఇబ్బందులు పెడుతూ చిన్న పనిని కూడా నెలల తరబడి చేసే అధికారులు... అసలు దర్జాగా ఇంత పెద్ద నిర్మాణాలు జరుగుతుంటే వారు ఎందుకు పట్టించుకోవడం లేదు... నిర్మాణాన్ని ఎందుకు ఆపడం లేదు... అసలు అధికారులు ఉన్నారా లేరా... ఉంటే నిద్ర పోతున్నారా... లేకపోతే అనధికారికంగా అనుమతులు ఇచ్చేసి లంచం తీసుకొని తమకేమీ పట్టనట్లుగానే వ్యవహరిస్తున్న తీరును చూస్తే ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ అవినీతి జరిగినా మేం ఊరుకోమని ప్రగల్బాలు పలికే మండల అభివృద్ధి అధికారులు, రెవెన్యూ అధికారులకు ఈ నిర్మానాలు కంటికి కనపడటం లేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంటే పేదవాడికి ఒక న్యాయం... డబ్బున్న వాళ్లకు ఇంకో న్యాయమా అంటూ వారు ఆరోపిస్తున్నారు. దీంతో పాటు నిర్మాణాల కోసం అక్రమంగా ఇసుకను తెప్పించుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసి ఎక్కడ అక్రమ రవాణా జరగకుండా చూస్తామని చెప్పున్న అధికారులు ఇసుక రవాణాకు ఎలా అనుమతులు ఇచ్చారో అంటూ పలు ఆరోపణలు చేస్తున్నారు. పగటిపూట ఇసుకను తరలిస్తే అనుమానం వస్తుందేమోనని రాత్రి సమయంలోనే అక్రమ ఇసుకను ఇష్టారాజ్యంగా తరలించుకుంటున్నారు. ఒక్కో ట్రాక్టర్కు అధికారులకు భారీగానే ముడుపులు చెల్లిస్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### - అనుమతులు లేకుండా యథేచ్ఛగా షోరూంల నిర్మాణం

మండలంలోని రంగాపురం పంచాయతీలో ఎలాంటి అనుమతులు లేకుండా యధేచ్ఛగా షోరూంల నిర్మాణాలు జరుగుతున్నాయి. గతంలో భారత్బెంజ్ షోరూం నిర్మాణానికి అనుమతులు ఇవ్వకపోయినా వారు కట్టేసుకున్నారు. పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి చెప్పినా కాని వారి మాటను పట్టించుకోకుండా ఉన్నతాధికారుల అండదండలతో నిర్మించుకున్నట్లు తెలుస్తోంది. ఎవరైనా దొంగతనంగా నిర్మాణాలు జరిపితే అధికారులు వచ్చి అడ్డుకుంటారని భయపడతారు.. కానీ ఇక్కడ మాత్రం అధికారులు వచ్చినా ఏం చేయరులే... అంతా మా ఆధీనంలో ఉన్నాయంటూ వారు చెప్పకనే చెప్తున్నారు. జిల్లా కేంద్రం పక్కనే ఉన్నా కానీ దర్జాగా నిర్మాణాలు జరుపుతున్నారంటేనే అర్థమవుతోంది మండల రెవెన్యూ, మండల పరిషత్ అధికారుల అండదండలు బాగానే ఉన్నాయంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ సర్పంచ్ చెప్పినా కానీ వినిపించుకోకుండా నిర్మాణం జరపడం వెనుక అధికారుల హస్తం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.


### - మేము నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు : రంగాపురం సర్పంచ్ వివరణ...

కొత్తగా నిర్మాణం చేపట్టిన షోరూంకు పంచాయతీ తరపున ఎలాంటి అనుమతులు లేవు. పంచాయతీ సెక్రటరీతో నిర్మాణాన్ని ఆపివేయించాం. వెంటనే నాకు ఫోన్ చేశారు. డాక్యుమెంట్లు ఏవేవో ఇచ్చారు. మేమైతే ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. గతంలో భారత్బెంజ్ షోరూంను కూడా కట్టారు. ఒక రూం కట్టి ఇంటి నంబర్ కావాలని అన్నారు. ఇచ్చేశాం. కరెంట్ మీటర్కు ఎన్వోసీ ఇచ్చాం. మాకు ఎలాంటి తీర్మానం ఇవ్వలేదు. అయితే ఇందుకు సంబంధించి పకడ్బందీగా కాగితాలు రాయించుకున్నాం. ఈ విషయంపై ఎంపీడీవోకు కూడా చెప్పాం. వెంటనే ఆపివేయమని ఆదేశిస్తే ముహూర్తం బాగుందని గుంటలు తీయిస్తున్నామని చెప్పారు.



# మాజీ సర్పంచ్ గురజాల రామారావు మృతి







## -అంజనాపురంలో విషాదం

*తల్లాడ, ప్రభాతవార్త, జనవరి 3*

మండల పరిధిలోని అంజనాపురంకు చెందిన మాజీ సర ్పంచ్, ఎంపిటిసిగా పనిచేసిన గురజాల రామారావు (52) మంగళవారం మృతి చెందారు. అంజనాపురం సర్పంచ్‌గా ఆరు సంవత్స రాల పాటు పనిచేసిన ఆయన అంజనాపురం , వెంగన్నపేట, తెలగవరం గ్రామాలకు ఎంపిటిసిగా పనిచేసి ప్రజల మన్ననలను పొందారు. గురజాల మరణంతో విషాదం నెలకొంది. రాజకీయాల్లో సౌమ్యుడిగా పేరున్న రామారావు అకాలమర ణంతో అంజనాపురంతో పాటు తెలగవరం, వెంగన్నపేట గ్రామాలలో విషాదం నెలకొంది. గ్రామాభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేసిన రామారావు మరణంతో మంచి నాయకుడ్ని కోల్పోయింది. రామారావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. టిడిపి హయాంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేసారు. సాగునీటి విషయంలో రైతులతో కలసి కాల్వల వెంట అధికారులను వెంట బెట్టుకుని తిరగడంలో రామారావుకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

**అపుడే నూరేళ్ల నిండాయా అంటూ కంటతడి...**

50 ఏళ్లకే నీకు నూరేళ్లు నిండాయా అంటూ భార్య సుష్మ ఏడ్చిన తీరును చూసి పలువురు కన్నీటి పర ్యంతం అయ్యారు. కుటుంబం కంటే ఎక్కువ ప్రజాసేవకే సమయాన్ని కేటాయించిన నువ్వు ఎంతో మందికి చేసిన మేలు ఉపయోగప డకుండా పోయిందా అని ఆవేదన వ్యక్తంచేసింది. రెండుసార్లు ప్రజాప్రతినిదిగా ఆనేక సేవలందించి కుటుంబం అభివృద్ధిలో పయనించే సమయంలో అనాధలను చేసావా అని ఆమె ఏడ్చిన తీరును ప్రతి ఒక్కరి కళ్లలో నీళ్లు చెమ్మగిల్లాయి.

**ఎంఎల్ ఏ నివాళి**

రామారావు మరణవార్త తెలియగానే ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య, ఎంపిపి దొడ్డా శ్రీను, తెరాస అధ్యక్షులు రెడ్డం వీరమోహనరెడ్డి, ము వ్వా మురళీధర్‌రావు, దూపాటి భద్రరాజు, కేతినేని చలపతి, మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

**జక్కంపూడి నివాళి**

రామారావు మరణ వార్త తెలియగానే తెరాస జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు, ఉపసర్పంచ్ పులి కృష్ణ, గణేశుల రవి, అనుమోలు బుద్దిసాగర్, సిపిఎం నాయకులు సాయినేని ప్రకాశరావు, సొసైటీ డైరక్టర్ గోవిందు శ్రీను, మాజీ సర్పంచ్ పైడిపల్లి రవి, మర్స కట్ల బాబూరావు, మల్లెల హన ్మంతరావు, గురజాల వెంకటయ్య, రిటైర్డ్ టిపిటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాలంశెట్టి శ్రీనివాసరావు, జర్నలిస్టులు ఎండి బహదూర్, కె సురేందర్‌రెడ్డి, గద్దె వీరభద్రం, కొమ్మినేని వెంకటేశ్వరవ్లు, యుగంధర్, అనుమోలు వెంకటేశ్వరరావు, తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

*కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బి.విద్యాసాగర్ అధ్యక్షతన సావిత్రిబాం ుపూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. .స్త్రీ జనోద్దరణకు మహిళా విద్యా సాధికారతకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. కళాశాల విద్యార్థులు ఆమె ఆశయాలను అందిపుచ్చుకొని



తమ చదువులలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈవేడుకలలో ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యా నారీ శక్తి సభ్యులైన విజయలక్ష్మి, ఎఎస్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి, సంఘ సభ్యులు ప్రమీల, లలితతో పాటు కళాశాల అధ్యాపకులు రాణి, వై.అనిత, కె.వినోద్‌బాబు, కె.రేవతి, లక్ష్మి, ఎం.శ్రీనివాస్, ఎస్‌కె అక్బర్‌పాషా, ఎండి రషీద్, లాలయ్య, కౌసర్, రాజేశ్వరి, కవిత, బోధనేతర సిబ్బంది ఎం.గోపాలకృష్ణ, ఎల్.రాందాస్, వెంకటరత్నం, శివ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల వసతి గృహం నుంచి విద్యార్థినులు అదృశ్యం

## వార్డెన్‌పై తల్లిదండ్రుల ఆగ్రహం

## రోజు గడిచిన ఆచూకి తేలలేదు

### పోలీసులు అదుపులో అనుమానితులు

*సత్తుపల్లి, జనవరి 03 ప్రభాతవార్త:*

సత్తుపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో 9,10వ తరగతి విద్యనభ్యశిస్తున్న ఇద్దరు విద్యార్థినులు సోమవారం మధ్యాహ్నం అదృశ్యమయ్యారు. విద్యార్థినులు వసతి గృహం నుంచి అదృశ్యమై 24 గంటలు గడినప్పటికీ వారి ఆచూకి ఇంత వరకు తేలకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ వసతి గృహం వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.... కొత్తగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి తొమ్మిది తరగతి, సత్తుపల్లి సిద్దారం గ్రామానికి చెందిన విద్యార్థి పదవతరగతిచదువుతున్నారు. వీరిద్దరు సోమవారం మధ్యాహ్నం హాస్టల్ నుంచి అదృశ్యమై మంగళవారం గడిచిప్పటికీ కూడా విద్యార్థుల ఎక్కడున్నారనేది తేలక పోవడంతో వారి తల్లిదండ్రులు వసతి గృహం వద్దకు వచ్చి వార్డెన్ మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిల్లలు సోమవారం మధ్యాహ్నం హాస్టల్ నుంచి అదృశ్యమైన మాకు మంగళవారం వరకు చెప్పకుండా ఎందుకు దాచారని వార్డెన్‌పై ధ్వజమెత్తారు. తమ పిల్లలు ఎక్కడున్నారో గాలించి పట్టుకొని మాకు



అప్పగించాలని తల్లిదండ్రులు హెచ్చరించారు.

## వార్డెన్ వివరణ :

వసతి గృహం నుంచి అదృశ్యమైన 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థుల అదృశ్యం పై వార్డెన్ మాధవిని విలేకరులు వివరణ కోరగా ... పదవతరగతి చదువుతున్న విద్యార్థిని జనవరి 1న పుట్టిన రోజు అని తండ్రి తీసుకెళ్లడానికి రావడందో 9వ తరగతి చదువుతున్న మరో విద్యార్థినిని కూడా పంపించడం జరిగిందని, వారు మరసటి రోజు ఉదయం హాస్టల్‌కు ఉదయం తండ్రి తీసుకొచ్చి అప్పగించారని అన్నారు. సోమవారం రోజు హాస్టల్‌లో విద్యుత్ మరమ్మతు పనులు జరుగుతున్నాయని, ఆ పనులలో నిమఘ్నమై ఉండగా, ఈ లోగా వచ్చిన విద్యార్థులు హాస్టల్ నుంచి బయటకు వెళ్లారని, రాత్రి భోజన సమయంలో హాజరు వేసే కాకపోడంతో విద్యార్థులు లేని సంగతి తోటి విద్యార్థుల ద్వారా మధ్యాహ్నమే వారు బయటకు గుర్తించడం జరిగిందని వార్డెన్



తెలిపారు. విద్యార్థుల అదృశ్యంపై సత్తుపల్లి పోలీసులకు విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం ఫిర్యాదు చేయడం జరిగింది. సీసీ పుటేజుల ఆధారంగా విద్యార్థులు బస్టాండ్‌లో బ్యాగ్‌లు పట్టుకొని ఉన్నట్లు సీసీ పుటేజ్‌ల ద్వారా గుర్తించారు. అయితే మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన ఓ యువకుడిని పోలీసుల అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.

## 11న ఛలో బెంగుళూరు

కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త: ఈ నెల 11న బెంగుళూరులో జరుగు ఎంఎస్పీ ,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ మహాసదస్సు కు వేలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, మామిడాల మోహన్‌రావు మాదిగ ఆయా సంఘాల శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు.

# నేరాలు-దారుణాలు

## ఫోర్జరీ సర్టిఫికేట్ సృష్టించినందుకు ఐదుగురిపై కేసు నమోదు

*కల్లూరు, జనవరి 3, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణ పరిధిలోని శాంతినగర్‌కు చెందిన జొన్నలగడ్డ కుమారి ఫిర్యాదు మేరకు ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొండలరావు తెలిపారు. శాంతినగర్‌కు చెందిన జొన్నలగ్డడ కుమారి భూమిని రూ. 5 లక్షలకు అమ్మినట్లు నకిలీ అగ్రిమెంట్ కాగితాలను సృష్టించి జొన్నలగడ్డ దయావతి, వెంగళ సురేష్, కె.అశోక్, వెంగళ వెంకటేశ్వర్లు, ఎం. వెంకటేశ్వర్లు అనే ఐదుగురు వ్యక్తులు ఫోర్జరీ డాక్యుమెంట్లను కోర్టులో సమర్పించి జొన్నలగడ్డ కుమారి అనే మహిళకు నోటీసులు పంపించడంతో ఒక్కసారిగా ఆమె ఆశ్చర్యానికి గురై నేను ఎవరికి భూమి అమ్మలేదు.. ఈ కాగితాలు, సంతకాలు నావి కావు అంటూ పోలీస్‌లను ఆశ్రయించింది. పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా ఎస్సై కొండలరావు విచారణ చేపట్టి ఈ ఐదుగురు వ్యక్తులు ఫోర్జరీ డాక్యుమెంట్లతో కోర్టును ఆశ్రయించారని, వీరిపై ఫోర్జరీ, చీటింగ్ కేసులను 420, 468, 471 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొండలరావు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వరి నారుమడులు పరిశీలన



*కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:*

ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు, కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాతలింగాల గ్రామంలో ఆదర్శ రైతు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి సాగు చేసిన మినీ కిట్ రకాలైన కేపీఎస్ 6251 రకం, జెజిఎల్ 28639 రకాల వరి నారు మడులను సందర్శించారు. కొత్త లింగాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా సందర్శించి కొనుగోలు వివరాలను కామేపల్లి సొసైటి సిఇవో గాదె నాగయ్యను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కె.ప్రతిభ, బి.మహేష్, ఎస్‌కె మున్నీ, రైతులు విజయ్‌కుమార్, యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి వికాసానికి బోధనాభ్యసన సామాగ్రి కీలకం: ఎమ్మెలే



*సత్తుపల్లి, జనవరి 03, ప్రభాతవార్త:*

విద్యార్థుల విజ్ఞాన వికాసానికి భోదన అభ్యసన సామాగ్రి కీలకమని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మంగళవారం ఉపాధ్యాయలచే తయారు చేయబడిన భోదన అభ్యసన సమాగ్రి ప్రదర్శన కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ బి. రాములు అధ్యతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయులు సావిత్రి భాయిపూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం లోపేతానికి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయల కల్పన దిశలో మన ఊరు, మన బడి పథకం కింద పాఠశాలలను ఆధునీకరించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రాజశేఖర్ మండల విద్యా నోడల్ ధికారి ఎం. రాజేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ఆర్. శైలు కుమారి, ఎం. జయరాజు, యాకూబ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు నిరభ్యంతర పత్రాలు ఇవ్వాలి

**-టిపిటిఎఫ్**

*భద్రాచలం ప్రభాతవార్త:*



గిరిజన సంక్షేమ విద్యా సంస్థలలో పనిచేస్తున్న గిరిజన ఉపాధ్యాయులకు ఉన్నత చదువులకు వెళ్ళుటకు అనుమతించాల్సిన అధికారులు నిరభ్యంతర పత్రాలను ఇవ్వకుండా నాలుగు నెలల నుండి 36 మంది ఉపాధ్యాయులను కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ వారి పథోన్నతిని అడ్డుకుంటున్నారని, గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన అధికారులే అణిచివేతకు గురి చేస్తున్నారని, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు మునిగడప రామాచారి అన్నారు. గిరిజన ఉపాధ్యాయులను ఉన్నత విద్యకు అనుమతించుటవలన భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఉద్యోగాలకు వారు వెళ్లే అవకాశాలను, రెగ్యులర్ పదోన్నతుల అవకాశాలను, అప్రయత్న పదోన్నతుల అవకాశాలను అధికారులు దెబ్బతీస్తున్నారని వారి ఎదుగుదలను ఆటంకానికి గురిచేయండం కంచే చేను మేసిన చందంగా ఉందన్నారు. ప్రతి పాదనలు వచ్చినవి వచ్చినట్లుగా పరిష్కరించకుండా అందరూ ప్రతిపాదనలు సమర్పించే వరకు ఆగాలని, కొన్ని రోజులు చాలా మంది ఒకే కళాశాలలో ఎందుకు చేరారని మరికొన్ని రోజులు రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ ఉన్నదని, కొన్ని రోజలు తెలంగాణ కళాశాలలో అడ్మిషన్ పొందితేనే ఎన్ఓసీలు ఇస్తామని కొన్ని రోజులు, చివరగా తెలంగాణ రాష్ట్రంలోని టాప్ 10 కళాశాలలో అడ్మిషన్ పొందితేనే ఎన్ఓసీలు ఇస్తామని సంబంధం లేని కారణాలను తెలపుతున్నారని, అభ్యర్థులు అప్పీలు మాత్రం పరిష్కరించకుండా నోటి మాటలుగా తెలుపుతున్నారని అన్నారు. అడ్మిషన్ పొందిన అభ్యర్థులు కొంత ఫీజును కళాశాలలో చెల్లించడం ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందని, ఎన్ఓసీలు ఇవ్వబడకపోతే రెండు సంవత్సరముల ఫీజును కళాశాలల యాజమాన్యమునకు చెల్లించవలసి వస్తుందని, లేనిచో ఒరిజినల్ సర్టిఫికెట్లు తిరిగి ఇవ్వరని, అభ్యర్థులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని, అంతేగాక వచ్చే విద్యా సంవత్సరంలో బిఈడి, బిపిఈడి కోర్సుల కాలపరిమితి నాలుగు సంవత్సరాలు పెంచే అవకాశం ఉన్నదని అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పెడచెవిన పెడుతున్నారని, ఇది సరైన విధానం కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రాజెక్ట్ అధికారి, గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు వెంటనే నిరభ్యంతర పత్రాలు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.

## రైతు సంక్షేమ ప్రభుత్వం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



రైతు సంక్షేమ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో కొనసాగుతుందని దుమ్ముగూడెం మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబు అన్నారు. మండల పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రలను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడుతూ.. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా పనిచేస్తురని తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తుందని ఆయన అన్నారు. రైతులు పండించిన వరి పంటకు మద్దతు ధర ప్రకటించి వారికి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రలు ఏర్పాటు చేసి ధాన్యన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ధాన్యం విక్రయించిన రైతులకు వారం రోజులోనే వారి ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జామ చేస్తుందని ఆయన గుర్తుచేసారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రల వద్ద అధికారులు ధాన్యన్ని కొనుగోలు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## కళాశాలకు సామాగ్రిని ఏర్పాటు చేయవాల్సిందిగా ఎమ్మెల్యేకు వినతిపత్రం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.చీన్యా ఆధ్వర్యంలో మంగళవారం పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావుని ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపక బృందం కలిసారు. ప్రిన్సిపాల్ జీ.చీన్యా ఎమ్మెల్యేకి 2022 జూలై నెలలో వచ్చిన గోదావరి వరదల కారణంగా మా కళాశాలలో బెంచీలు, బల్లలు, కంప్యూటర్స్, జిరాక్స్ మిషన్స్, సీసీ కెమెరాలు, ప్రిన్సిపాల్ ఛాంబర్‌లోని చైర్స్, డేస్కులు, ప్రయోగశాల పనిముట్లు వరదల కారణంగా పూర్తిగా అన్ని పాడుయనవి, వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లినది, కళాశాలలో విద్యార్థులు కూర్చోవడానికి బల్లలు లేవు, విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మా కళాశాలకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయామని కోరగా దీనికి ఎమ్మెల్యే రేగా కాంతారావు, బూర్గంపహాడ్ మండల జెడ్పిటీసీ కామిరెడ్డి శ్రీలత, బూర్గంపహాడ్ సర్పంచ్ సిరపురపు స్వప్న స్పందిస్తూ తప్పకుండా మీరు అడిగిన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం సిహెచ్.నాగేశ్వరావు, డి.శ్రీనివాస్, ఎన్.ఎస్.కుమార్, జీ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో భద్రాద్రి

**-మచ్చ వెంకటేశ్వర్లు**

*భద్రాచలం ప్రభాతవార్త:*




నియోజకవర్గంలో అభివృద్ధి కుంటు పడటానికి సరైన పద్ధతిలో నిధులు రాకపోవడానికి ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాలని సిపిఎం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో అభివృద్ధి పదంలో నడిపించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావలసిన నిధులను రాబట్టడంలో అధికారులుతోపాటు, ప్రజాప్రతినిధులు విఫలం చెందారని అన్నారు. రోడ్లు, చెరువులు, చెక్డ్యాం, ప్రాజెక్టుల నిర్మాణం తదితర సంక్షేమ పథకాల విషయంలో ప్రజాప్రతినిధులుగా ఉన్న ఎంపీ, ఎమ్మెల్సీ, స్థానిక ఎమ్మెల్యే విఫలం చెందారని ఆరోపించారు. ఈ సంవత్సరకాలంలోనైన ప్రజాప్రతినిధులంతా ఐక్యంగా ప్రభుత్వాలనుండి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు సాధించడటానికి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపినాచ్చారు. తమ పార్టీ కూడా మద్దతు ఇస్తామని తెలిపారు. రాజకీయ సమస్యలుగా ఉన్న ఐదు గ్రామ పంచాయతీలు, రైల్వే లైన్, కరకట్ట వంటి ప్రధాన సమస్యలను కూడా సాధించుకోవటానికి పోరాడాలని పిలుపునిచ్చారు. రానున్నది ఎన్నికల సంవత్సరం కాబట్టి పాలక పార్టీలు ప్రజాసమస్యలు పట్టించుకోవాలని కోరారు. నియోజకవర్గంలో పోడు భూముల సమస్యలు కీలకంగా ఉన్నాయని అన్నారు. సర్వేలు, గ్రామ సభలు పూర్తి అయిన ఫైనల్ చేసిన లబ్ధిదారుల పేర్లు చూస్తే సమస్యల ఝటిలమయ్యేల ఉన్నదన్నారు. నియోజకవర్గ, జిల్లా స్థాయి అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఫారెస్ట్ అధికారుల అతి జోక్యం సమస్యకు ములంగా ఉంటుందని అన్నారు. ఈ సారైనా పోడు భూముల సమస్యలు పరిష్కారం కాక పోతే ప్రజా ఆందోళన ఉదృతం అవుతుందని అన్నారు. కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నరసరెడ్డి, ములుగు జిల్లా కార్యదిర్శ వర్గ సభ్యులు డబ్బాకట్ల లక్ష్మయ్య, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, వంకా రాములు, యలమంచి వంశి, మర్మం చంద్రయ్య, సున్నం గంగ, కారం నరేష్, మచ్చ రామారావు, చంటి, సమ్మక్క, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు

**-పీడత ప్రజలు వెలుగు**

**జ్ఞానదీపం సావిత్రిబాయి పూలే**

*భద్రాచల,టౌన్ ప్రభాతవార్త:*



స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నందు మహాజన మహిళా సమైక్య(ఎంఎంఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజల జీవితాల్లో వెలుగు జ్ఞానదీపం వెలిగించిన ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే 192వ జయంతి కార్యక్రమం మేకల లత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సామాజిక ఉద్యమ నాయకులు, ప్రముఖ హేతువాదులు డాక్టర్ భానుప్రసాద్, డాక్టర్ ఈటె ఉదయ్, బీసీ వెల్ఫేర్ వార్డెన్ అపర్ణ, గురుకుల ప్రిన్సిపాల్ రంగయ్యలు పాల్గొని మాట్లాడుతూ.. భారతదేశంలో స్త్రీ జనోద్దరణకు అలుపెరగని కృషి చేసిన సావిత్రిబాయి పూలే వంటి ఎందరో దీరవనితలు, సంఘసంస్కర్తల పోరాటం, కృషి ఫలితంగా మహిళలకు పురుషులతో సమానంగా హక్కులు లభించాయని, స్త్రీలకు విద్య నేర్పించి, వివేకవంతులు చేసిన ఘనత సావిత్రిబాయి పూలేకి మాత్రమే దక్కుతుందని అన్నారు. సావిత్రిబాయి పూలే భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్ర అని, నిమ్న కులాల అభ్యున్నతి కృషి చేసిన తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించి ఆధునిక విద్యా ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతి రావు పూలేతో మొట్టమొదటి మహిళా పాఠశాలను ప్రారంభించారని, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని గుర్తు చశ్రారు. మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలమరుచుకోవాలని, ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలను పేదలకందెల పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలని అదే సావిత్రిబాయి పూలేకిచ్చే నిజమైన నివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళ సమైక్య నాయకులు వేల్పుల సూర్యవాణి, చీరాల పార్వతి, తెల్లం సమ్మక్క, రమాదేవి, హేమలత, రజియ, మహాజన సోషలిస్ట్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ అలవాల రాజా పెరియార్, మండల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, నియోజకవర్గ కో కన్వీనర్లు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, కోట ప్రభాకర్, బొక్క రాంబాబు, రాజు, అలావాల ప్రభాకర్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శ ప్రాయం



**బోనకల్, జనవరి 3, ప్రభాతవార్త :**

ఉన్నత విద్య ముందు డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థినీ విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర నుండి ప్రేరణ పొందాలని బీజేపీ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ మంగళవారం పిలునిచ్చారు. సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు అగ్గాపేదారిటీ సంస్థ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ భూక్యా సైదానాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్, స్దానిక ఎంపీపీ గుగులోత్ రమేష్‌లు పాల్గొన్నారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో అక్షరాబ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్ద నిర్వాహకులు జగదీష్, రమేష్‌నాయక్, అంతటి శివ, వార్డు సభ్యులు ఉప్పర శ్రీను, అంగన్వాడీ కార్యకర్తలు టీచర్లు పాల్గొన్నారు.

## సాంఘీక శాస్త్రం టాలెంట్ పరీక్ష



**బోనకల్, జనవరి 3, ప్రభాతవార్త :**

బోనకల్ మండల స్దాయిలో జరిగిన 10వ తరగతి సాంఘిక శాస్త్రం టాలెంట్ పరీక్షను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావినూతలలో సాంఘీక శాస్త్ర ఫోరం బాధ్యులు పి పుల్లారావు, వీరరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టాలెంట్ పరీక్షలో తెలుగుమీడియంలో మొదటి స్దానం పీ అఖిల్ జడ్పీపీ బ్రాహ్మణపల్లి, ద్వితీయ స్దానం అనిషా జడ్పీఎస్ఎస్ ముష్టికుంట్ల, ఇంగ్లీష్‌మీడియం నుండి మొదటి స్దానం జి లక్ష్మిమౌనిక జడ్పీఎస్ఎస్ బోనకల్, ద్వితీయ స్దానం డి ఆనంద్‌కుమార్ జడ్పీఎస్ఎస్ రావినూతల, ప్రైవేట్ స్కూల్స్ నందు ఇంగ్లీష్ మీడయిం, మొదటి స్దానం పి వరుణ్‌తేజ్ సెయింట్ మెరీస్ బోనకల్, ద్వితీయ స్దానం సాయిమాన్విత సైన్స్ స్కూల్ బోనకల్, వీరు 7.1.2023న ఖమ్మంలో జరిగే జిల్లా స్దాయి టాలెంట్ పరీక్ష అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో ముష్టికుంట్ల ప్రధానోధ్యాయులు, బోనకల్ మండలం ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ చలపతిరావు, జానకిపురం కాంప్లెక్స హెడ్‌మాస్టర్ హరిప్రరసాద్, కలకోట కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ జ్ఞానేశ్వర్‌చారి, రావినూతల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, రామకృష్ణారావు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి నగర సంకీర్తన

**బోనకల్, జనవరి 3, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సోమవారం నగర సంకీర్తన కార్యక్రమం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని రావినూతల శివాలయంలో ఉదయం పూజలు అభిషేకాలు వైభవంగా జరిపించారు. సాయంత్రం 6గంటలకు రావినూతల, బోనకల్ స్టేషన్ గ్రామాలలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి వారి ఉత్సవమూర్తులను, శ్రీ హరిహరసుతుడైన అయ్యప్ప స్వామి విఘ్నేశ్వరుడు కుమారస్వామి వారి ఉత్సవ మూర్తులను పురవీదులలో అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిపారు. గ్రామ ప్రజలు ఈ ఊరేగింపులో పాల్గొని స్వామివారి తీర్ధప్రాసదాలు స్వీకరించారు. ఈ కార్యక్రంమలో ఉప సర్పంచ్ బోయినపల్లి కొండలు, పెంట్యాల రాజేష్, మిర్యాల నాగేశ్వరరావు, వీరవని అప్పారావు, కొమ్మినేని విక్రం, బోయినపల్లి నాగేశ్వరరావు, అయ్యప్పస్వామి భక్తబృందం పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు నివాళులు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

సావిత్రిబాయి పూలే జయంతిని పుస్కరించుకుని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం కళాశాలలో విద్యార్థులతో కలసి నాయకులు గణేశ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేనే మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. స్త్రీ సైతం విద్యలో రాణించాలని ఆమె తీసుకున్న నిర్ణయాన్ని ఎన్ని అడ్డకుంటు ఎదురొచ్చినా ఆమె సంకల్పం ముందు నిలవలేదన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, దీపిక, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ఎర్రుపాలెం, జనవరి 3, ప్రభాతవార్త :**

సీఎల్పీ లీడర్ స్దానిక శాసన సభ్యులు భట్టి విక్రమార్క మల్లు చొరవతో మంంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంగళవారం ఉదయం ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కార్యాలయంలో 4గురు లబ్దిదారులకు రూ. 48వేలు చెక్కులను మండల కాంగ్రెష్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. లబ్దిదారులు యరమల వెంకటరెడ్డి ఇనగాలి రూ. 9న,500లు, ఆర్ వెంకటేశ్వరరవు మీనవోలు రూ. 8,500లు, జి కార్తీక్ మీనవోలు రూ. 10,500లు, బి పార్వతి ఎర్రుపాలెం రూ. 19,500లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాం॥ ఉపా॥ బండారు నర్సింహారావు, సర్పంచ్ యరమల వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు షేక్ ఇస్మాయిల్, దేవరకొండ శ్రీను, గుడేటి బబు, దేవరకొండ ఏడుకొండలు శ్రీను, డి సుధాకర్, పాల్గొన్నారు.

## యుటీఎప్ ఆద్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి



**ఎర్రుపాలెం, జనవరి 3, ప్రభాతవార్త :**

టీఎస్‌యుటీఎప్ ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో జడ్పీ హెచ్ఎస్ మామునూరు లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతిని మామూనూరు కాంప్లెక్స్ టీఎస్‌టీఎస్‌యుటీఎఫ్ కో కన్వీనర్ పి సునీత పూలమాల వేసి సావిత్రిబాయి పూలేకి ఘనంగా నివాళులర్పించారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ..... నేటికి 170సంవత్సరాల క్రితం మత చాందస్తులను, కుల దురహంకారులను ఎదిరించి స్త్రీలు, మెజార్టీ వర్గాల విద్యకు అంకురార్పణ చేసిన మహానీయురలు ఆమె భారతదేశంలో శూద్రులు, స్త్రీల కోసం మొదటి విద్యాలయాన్ని స్దాపించి కొత్త చరిత్రను రాసింది. మనందరి మేలు కోసం తపించిన ఆమెను కులదురహాంకారాలు అడుగడుగునా వైనం అయినా ఆమె ఆకుల దాంతసావాదాన్ని ఎదిరించి విద్యాభి వృద్ధికి దోహదపడింది. అందుకే ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయురలుగా భారతదేశం కొనియాడుతుంది. ఆ సమయంలో ఆమె పడ్డ కష్టాలు ఏమిటో సైతం మనం గుర్తించగలగాలి. నేటికి కొనసాగుతున్న మతదాందసాలని, కుల దురహంకారాలనీ నిర్మూలించాలని కోరారు. నీటి ఉపాధ్యాయ వర్గనికి ఒక ఆరద్వ ప్రాయురాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి నాగరాజు, నాయకులు బి రాజారావు, నంద్రు వెంకటేశ్వర రావు, ఆమంచి సత్యనారాయణ, డీవీ శ్రీను, పాండురాజు, ఏ రాము, చావా సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి జగదీష్, ఉపాధ్యాయులు జమలయ, భద్రు రమాదేవి, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి

**ఎర్రుపాలెం, జనవరి 3, ప్రభాతవార్త :**



ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఉన్న మండల వనరుల కేంద్రంలో పీఆర్టీయు టీఎస్ ఎర్రుపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో సంఘ క్యాలెండర్, డైరీను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారని వై ప్రభాకర్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్టీయు టీఎస్ ముందుండాలని పేర్కొన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ.... ఉపాద్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భీమవరం పాఠశాలలో పనిచేస్తున్న పోతగాని సత్యనారయణకి డాఆక్టరేట్ బిరుదు వచ్చినందుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎస్ సంగిరెడ్డి, పి బాలకృష్ణ, రాష్ట్ర బాధ్యులు డి వెంకటేశ్వర్లు, జె గుర్నాధరెడ్డి, జిల్లా బాధ్యులు పి శ్రీను, వి నాగరాజు, ఎస్ ఫిలిప్ , డి లింగయ్య, ఆర్ శ్రీను, మండల నాయకులు వి కృష్ణారెడ్డి, పి గిరిబాబు, జి చిన్నప్ప, అప్పలరాజు, ఎం నాగమల్లేశ్వరరావు, ఆర్ రాఘవరావు, ఎస్ నాగభూషణ్‌రెడ్డి, ఎస్‌కె రమేష్, జీ వీరయ్య, రామారావు, ఎ శిరీష, ఎస్‌జెకెఎం డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ఎర్రుపాలెం, జనవరి 3, ప్రభాతవార్త :**

ఎర్రుపాలెం టీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు సావిత్రిబాయి పూలే జయంతిని మంగళవారం పురష్కరించుకొని పార్టీ ఆఫీసు నందు కేక్ కట్ చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్‌చార్జీ ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగల కమల్‌రాజు పొస్టర్‌తో గల క్యాలెండర్‌ను మదిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు ఆ గ్రామాలకు సంబంధించిన తదితర ముఖ్య నాయకులు పాల్గొని క్యాలెండర్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీఈసీలు షేక్ మస్తాన్‌వలీ, సంక్రాంతి కృష్ణారావు, సగృత్తి కిషోర్‌బాబు, టీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, యువజన నాయకులు కొండిపాటి సాంబశివరావు, బుడిగెల్లి ప్రకాష్, తుపాకుల నాగేశ్వరరావు, బుడిగల్లి ప్రకాష్, తుపాకుల నాగేశ్వరరావు, దేవరకొండ రవి, ఇనపనూరు భాస్కర్, ఆకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలి



**ఎర్రుపాలెం, జనవరి 3, ప్రభాతవార్త :**

సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాలలో గల స్దానిక సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ఉధృతంగా పోరాటాలను నిర్వహించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య మంగళవరం పిలుపునిచ్చారు. పార్టీ సమావేశంలో మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి పోర్టల్ ద్వారా రైతులు పలు ఇబ్బందులు చెందుతున్నారని, పట్టాదారు పాసుపుస్తకాలు రాకపోవడంతో రైతుబంధు, రైతు బీమా, లాంటి ప్రభుత్వ పథకాలు అందటం లేదని విమర్శించారు. రైతుల భూములకు పట్టాదారు పాసుపుస్తకాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. రేషన్ కార్డులు, వృద్దాప్య పెన్షను, గ్రామాలలో గల తదితర ప్రజా సమ్స్యల పరిష్కారం కొరకు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గామాసు జోగయ్య, తెలప్రోలు రాధాకృష్ణ, సగ్గుర్తి సంజీవరావు, నాగులవంచ వెంకట్రామయ్య, తోట సాంబశివరావు, రామిశెట్టి సురేష్, షేక్ నాగులుమీరా, దేవరకొండ రామకృష్ణ, ఆవుల వెంకటేశ్వర్లు, కోటి సుబ్బారెడ్డి, దూదిగం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## 6న సిపిఐ జనరల్‌బాడీ సమావేశం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఈ నెల 6న సిపిఐ జనలర్ బాడీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఈ సమావేశాన్ని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం రంగయ్యతోపాటు , కె.సారయ్య మాట్లాడారు. రాష్ట్రంలో సిపిఐ పూర్వవైభవం సంతిరించుకునే దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో సోషలిష్టు సమాజానికి కమ్యూనిష్టు పార్టీకే ప్రజలు పట్టం కట్టనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.




# కూరగాయల మార్కెట్ వ్యాపారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వనమా

<u>*కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:*</u>

కూరగాయల మార్కెట్ వ్యాపారులకు నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అండగా నిలిచారు. కూరగాయల దుకాణ సముదాయాలను మున్సిపల్ అధికారులు కూల్చివేశారు అని తెలిసిన వెంటనే మున్సిపల్ ఆఫీస్‌కు వెళ్లి కూరగాయల మార్కెట్ వ్యాపారులకు అండగా నిలబడి మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి కూరగాయల వ్యాపారుల సమస్యకు పరిష్కారం కనుగొని, కూరగాయల మార్కెట్‌లో ప్రత్యామ్నాయ షెడ్లు నిర్మాణానికి భూమిపూజ చేసి కూరగాయల మార్కెట్ వ్యాపారులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ షెడ్ల కోసం భూమిపూజ



చేరశ్వారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## మృతులకు సీపీఐ ఘన నివాళి



<u>*కొత్తగూడెం టౌన్, జనవరి 3 - ప్రభాతవార్త:*</u>

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన అన్నా, చెల్లెలు నీరజ్, నిహారికకు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మంగళవారం ఘన నివాళులర్పించారు. మృతదేహాలపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. చుంచుపల్లి మండలం ఎన్‌కేనగర్ పంచాయతీ, బాబూక్యాంప్ ఏరియాకు చెందిన అన్నా చెల్లెల్లు మైలారం క్రాస్‌రోడ్, పాల్వంచ రోడ్డులో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. ఈ సందర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ... ఎంతో భవిష్యత్తు ఉన్న యువతి, యువకులు అకాలంగా మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## ఫలించిన సీపీఐ పోరాటం

<u>*కొత్తగూడెం టౌన్, జనవరి 3 - ప్రభాతవార్త:*</u>

కూరగాయల వ్యాపార సముదాయాలను అర్ధరాత్రి కూల్చివేసి చిరువ్యాఆపరులను రోడ్డు పాలు చేయడంపై సీపీఐ నిర్వహించిన పోరాటం ఫలించింది. కూల్చివేతలు నిరసనగా కొత్తగూడెం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించిన అనంతరం, మున్సిపల్ కార్యాలయానికి ముట్టడించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఆందోళనపై స్పందించిన జిల్లా అధికారులు ఊల్చివేత ప్రాంతంలోని తాత్కాలిక, నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు చేసుకునేందుకు అంగీకరించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి రూ. 4 కోట్ల నిధులు మంజూరైనప్పటికీ శంకుస్థాపనకు జాప్యం జరుగుతుండవటంతో ఆందోళన ఫలితంగా యుద్ధ ప్రాతిపదికన మంగళవారం ఎమ్మెల్యేతో అధికారులు శంకుస్థాపన చేయించారు. ఊడు నెలల్లో నిర్మాణాలు పూర్తి చేసేందుకు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకు నాయకత్వం వహించిన సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాను పూలమాలతో చిరువ్యాపారులు సత్కరించారు.

## డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

<u>*పాల్వంచ, జనవరి 3 - ప్రభాతవార్త:*</u>

పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా సాధికారత కో ఆర్డినేటర్ వనజా ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద లాంటి సమస్త హక్కులు నిరాకరించబడిన దేశంలో, ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణ వాద సంప్రదాయాలను, ఆదిపత్య వర్గాలను దిక్కరించి భారతదేపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ అబ్రహాం, డాక్టర్ ఏ.వెంకటేశ్వర్లు, డాక్టర్ పూర్ణచంద్రరావు, అరుణకుమారి, స్వరూపరాణి, శ్రీదేవి, విజయకుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




## 19 శాతం ఎంజీబీ మినిమం గ్యారెంటీ సాధించిన బీఎంఎస్

<u>*కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:*</u>



జేబీసీసీఐ 11వ వేతన ఒప్పందంపై మంగళవారం కోల్‌కత్తాలో జరిగిన 8వ వేతన ఒప్పంద సమావేశంలో 19 శాతం ఎంజీబీ మినిమం గ్యారెంటీని బీఎంఎస్ సాధించినట్లు నాయకులు ప్రకటించారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ వెల్లడించారు. 11వ వేతన సవరణ జరిగిందని, జేబీసీసీ 11వ కమిటీ ఏర్పాటు జరగదని బీఎంఎస్ మినహా మిగతా అన్ని కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా బొగ్గగని సీఎల్ కోలిండియా, ఎస్‌సీసీఎల్ కార్మికులను భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. ఆ సమయంలో బీఎంఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జి కొత్త కాపు లక్ష్మారెడ్డి కేంద్ర బొగ్గ మంత్రిత్వశాఖ, కోలిండియా యాజమాన్యంతో చర్చలు జరిపి జేబీసీసీఐ కమిటీ ఏర్పడేలా విశేష కృషి చేశారు. జేబీసీసీఐ 11వ చర్చలు ముందుకు కొనసాగుకుండా అనేక ఆటంకాలు కోలిండియా యాజమాన్యం, తోటి కార్మిక సంఘాలు ఏర్పాటు చేసినా కూడా, బీఎంఎస్ యూనియన్ ప్రతినిధులు ఎక్కడ కూడా సహనం కోల్పోకుండా సమన్వయం పాటిస్తూ కార్మికుల శ్రేయస్సు, భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని జేబీసీసీఐ చర్చలను కొనసాగించారు.

## ప్రశాంతంగా ముగిసిన టీఎస్‌పీఎస్సీ రాత పరీక్ష

<u>*సుజాతనగర్, జనవరి 3 - ప్రభాతవార్త:*</u>




తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ నిర్వహించిన సీడీపీవో పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. వేపలగడ్డలోని అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఆన్‌లైన్ ద్వారా పరీక్షను నిర్వహజంచారు. రెండు సెషన్లలో నిర్వహించిన పరీక్షకు 110 మంది అభ్యర్థులకు గాను 76 మంది హాజరుకాగా 34 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు ఒక సెషన్, మద్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు రెండవ సెషన్‌లో పరీక్ష జరిగింది. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. తహసీల్దార్ సునీల్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్‌లు పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## కోల్‌కత్తాలో 11వ వేతన ఒప్పంద సమావేశం

<u>*కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:*</u>



కోల్‌కత్తాలో కోలిండియా ఛైర్మన్ ప్రమోద్ అగర్వాల్ అధ్యక్షతన 11వ జేబీసీసీఐ 8వ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా సింగరేణి, తెలంగాణ గేయం ఆలపించిన తరువాత, మాజీ రాజ్యసభ, జేబీసీసీఐ సభ్యులు, హెచ్‌ఎంఎస్ నాయకులు ఆర్‌సీ సింగ్ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సమావేశంలో 4 జాతీయ కార్మిక సంఘాలు బీఎంఎస్, హెచ్‌ఎంఎస్, ఏఐటీయూసీ, సీఐటీయూ యూనియన్ ప్రతినిధులు ముందుగా ఎంజీబీపై స్పష్టత కావాలని, కార్మిక సంఘాలు మినిమం గ్యారెంటీ బెనిఫిట్ 25 శాతం అడుగగా 6 గంటల వరకు యాజమాన్యం 15 శాతం ఇవ్వడానికి సుముఖత వ్యక్త పర్చారు. ఈ సమావేశంలో కోలిండియా కంపెనీల ప్రతినిధులు బీ వీరెడ్డి, సమీరాన్ దత్తా, పీఎస్ మిశ్రా, ఏపీ పాండా, పీఎం ప్రసాద్, మనోజ్‌కుమార్, బోలా సింగ్, కేశవరావు, సునీల్‌కుమార్ మెహ్తా, అజయ్‌కుమార్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీ కొట్టిన బైక్

### - సంఘటనా స్థలంలో అన్నాచెల్లెలు మృతి...

### చికిత్స పొందుతూ మరో యువతి మృతి

<u>*లక్ష్మీదేవిపల్లి, జనవరి 3- ప్రభాతవార్త:*</u>



మండలంలోని రేగళ్ల క్రాస్‌రోడ్ వద్ద జాతీయ రహదారిపై డివైడర్‌ను బై ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరు మృతి చెందగా, చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్ తెలిపిన కథనం ప్రకారం... చుంచుపల్లి మండలం బాబూక్యాంప్ ఏరియాకు చెందిన నకిరికంటి నీరజ్ (27), నిహారిక (23), విద్యానగర్ కాలనీకి చెందిన చెందిన జలగం మేరీలు ముగ్గురు కలిసి సోమవారం రాత్రి పాల్వంచలోని ఓ రెస్టారెంట్‌కు వెళ్లారు. నిహారికకు ఇటీవల సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం రావడంతో మరో రెండు రోజుల్లో ఆమె జాబ్‌లో జాయిన్ కావాల్సి ఉండగా తన సోదరుడు నీరజ్‌తో కలిసి బిర్యాని తినేందుకు వెళ్లారు. అయితే ముగ్గురు అక్కడ బిర్యాని తిన్న తరువాత వారి బైక్‌పై కొత్తగూడెం వైపునకు వస్తుండగా రేగళ్ల క్రాస్‌రోడ్ సమీపంలో బైక్ డివైడర్‌ను ఢీ కొట్టింది. దీంతో నీరజ్, నిహారికలు అక్కడికక్కడే మృతి చెందారు. మేరీకి మాత్రం తీవ్ర గాయాలు కావడంతో కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషయమించడంతో ఆమెను ఖమ్మంకు తరలించారు. చికిత్స పొందుతూమంగళవారం సాయంత్రం ఆమె మృతి చెందింది. మృతులు నీరజ్, నిహారికల తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోవడంతో బాబూక్యాంప్‌లోని తమ పెద్దనాన్న వద్ద వారు ఉంటుందన్నారు. మృతుల సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉత్తమ పోలీస్ స్టేషన్ అవార్డును అందుకున్న లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్

**- అభినందించిన జిల్లా ఎస్పీ వినీత్**



*కొత్తగూడెం క్రైం, జనవరి 3 - ప్రభాతవార్త:* రాష్ట్రంలో 2022 సంవత్సరానికి గాను ఉత్తమ పోలీస్ స్టేషన్ అవార్డును అందుకున్న లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రవీణ్, సిబ్బందిని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ జి.వినీత్ ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా మొదటి స్థానం సాధించడానికి కిందిస్థాయి అధికారులకు, సిబ్బందికి సరైన ప్రోత్సాహకాన్ని అందించిన కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, చుంచుపల్లి సీఐ రమాకాంత్‌లను అభినందించారు. రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, కేసుల దర్యాప్తు ఖచ్చితమైన విశ్లేషన, నేరాల నివారణ, సమర్ధవంతమైన విచారణ, ప్రోయాక్టివ్ పోలీసింగ్, కమ్యూనిటీ, ఎంగేజ్‌మెంట్ మొదలైన రక్షణ క్రియాత్మక రంగాల్లో వారు సాధించిన ప్రతిభ ఆధారంగా పలు ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని నాలుగు కేటగిరిల్లో నాలుగు పోలీస్ స్టేషన్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో కష్టపడే వారికి ఖచ్చితంగా తగిన గుర్తింపు లభిస్తుందని, ప్రస్తుతం పోలీస్ శాఖ అమలు చేస్తున్న అన్ని రకాల సాంకేతికను ప్రతీ పోలీస్ అధికారి అర్థం చేసుకొని తగినట్లుగా బాధ్యతగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని కోరారు.

# చిరువ్యాపారులను రోడ్డుపాలు చేసిన కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

**- పేద వ్యాపారులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**



*కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:* ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా అర్ధరాత్రి వేళ కూరగాయల వ్యాపార సముదాయాలను కూల్చివేసి పేద వ్యాపారులను రోడ్డుపాలు చేసిన మున్సిపల్ కమిషనర్‌కు కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. ఇంటిగ్రేటెడ్ వ్యాపార సమదూయాల నిర్మాణం పేరుతో మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో సిబ్బంది మంగళవారం తెల్లవారు జామున కొత్తగూడెం పట్టణంలోని కూరగాయల వ్యాపార సముదాయాలను కూల్చివేశారు. ఈ చర్యలను ఖండిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మార్కెట్ నుంచి మున్సిపలన కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఆకర్యాలయం వద్ద బైఠాయించి ధర్నా చేపట్టారు. కమిషనర్ చర్యలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆర్కెట్‌లో రోజువారి పది లక్షలకు పైగా వ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయని ముందస్తు పెట్టుబడులు పెట్టి కూరగాయలు దిగుమతి చేసుకొని వాటిని ఎక్కడ అమ్ముకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో పడ్డారని, వెంటనే వారిని ఆదుకోవాలని కోరారు. వెంటనే మున్సిపల్ కమిషనర్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, గెద్దాడు నగేష్, జమలయ్య, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, విజయ కుమార్, సత్యనారాయణచారీ, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, షాహీన్, భాగ్యలక్ష్మీ, విజయలక్ష్మీ, మాతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, వ్యాపారులు పాల్గొన్నారు.

# డాక్టర్ జేతురాంకు సన్మానం

*కొత్తగూడెం టౌన్, జనవరి 3 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీలో డాక్టర్ జేతరాం ను ఘనంగా సన్మానించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ఆయనను సన్మానించారు. సింగరేణి సౌజన్యంతో ఉన్నత చదువులు చదివి జనరల్ సర్జన్ అయినందుకు వారిని అభినందించారు. కార్మికులకు వారి కుటుంబాలకు ఇంకా మరిన్ని సేవలు అందించాలని మరెన్నో ఉన్నత హోదాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పరవురాం, గోవర్ధిని, కృపారాణి, వీరభద్రం, నవీన్, హరినాథ్, ముక్తార్, చెరిపల్లి నాగరాజు, గోపు కుమార్, విద్యాసాగర్, గాదం శివరాం, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, అశోక్, వినయ్, దిల్దార్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గారు ఆపండి మీ కపట నాటకాలు

**- మీక తెలియకుండానే కూల్చివేతలు జరిగాయంటే నమ్మాలా.?**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**




*కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:* పట్టణంలోని రైతుబజార్ వర్తకులు దశాబ్దాలుగా ఆ ప్రాంతాన్ని నమ్ముకొని కూరగాయలు అమ్ముకొని జీవిస్తున్నారని అటువంటిది కనీస సమాచారం లేకుండా మున్సిపల్ అధికారులు అర్ధరాత్రి షెడ్లు కూల్చివేయడం దుర్మార్గమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాత్ర లేకుండా సంబంధిత అధికారులు ఎలా కూల్చుతారని అనుమానం వ్యక్తం చేశారు. ఆయనకు తెలిసే ఈ తతంగం నడిపించారని తీరా అంతా అయిపోయాక మళ్లీ తానే ఓదార్పుయాత్ర మొదలు పెట్టారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేసేందుకు అవసరమైన ఓటు బ్యాంకు కాపాడుకునేందుకు మళ్లీ తానే వ్యాపారస్తులతో కలిసి పురపాలక కార్యాలయం ఎదుట ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.




# రేపటి నుంచి పాలిటెక్నిక్ డిస్ట్రిక్ట్ ఇంటర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

*చుంచుపల్లి, జనవరి 3 - ప్రభాతవార్త:*



జిల్లాస్థాయి అంతర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఈ నెల 5, 6 తేదీల్లో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగముని నాయక్ తెలిపారు. కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుంచి 8 పాలిటెక్నిక్ కళాశాలలు ఈ గేమ్స్‌కు పాల్గొనవచ్చుని, గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌కు సంబంధించిన ఈవెంట్స్ అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలు ఉంటాయని చెప్పారు. మొదటి, రెండవ స్థానాలు సాధించిన అభ్యర్థులు రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

*కొత్తగూడెం టౌన్, జనవరి 3 - ప్రభాతవార్త:*



దేశ తొలిమహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాకి పూలే 192వ జయంతిని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి జిల్లా ఇంచార్జి గందం మల్లికార్జున్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుల, మత బేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణెలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలలను ప్రారంభించిందన్నారు. శనిగరపు నిరంజన్‌కుమార్, గుడివాడ రాజేందర్, ఆకుతోట పవన్‌కల్యాణ్, పగవాల సునీల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 3 - ప్రభాతవార్త:* జాతీయ బీసీసంక్షేమ సంఘం, సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత కొల్లు పద్మ ఆధ్వర్యంలో శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లగడపాటి రమేష్, పితాని సత్యనారాయణ, తూము శ్రీనివాస్, సైదులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# టీయూడబ్ల్యూజే పినపాక డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా పూజరి చంద్రశేఖర్, నాందేడ్ల సతీష్‌లు



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3:*

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) పినపాక డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా పూజరి చంద్రశేఖర్, నాందేడ్ల సతీష్‌లను ఎన్నుకున్నారు. మంగళవారం మణుగూరు మండల కేంద్రంలోని తొగ్గూడెం సమ్మక్క సారక్క గుడి వద్ద శివం పంక్షన్ హాల్‌లో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) పినపాక డివిజన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ఉదయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎం.ఆనంద్‌కుమార్, కోశాధికారి సీమకుర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డివి రమణారెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరి రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు కనుపు వెంకటేశ్వర్లు, వంగూరి నాగేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.వెంకట్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా పూజారి చంద్రశేఖర్, కార్యదర్శిగా నాదేండ్ల సతీష్, కోశాధికారిగా కమటం వెంకన్న, సహాయ కార్యదర్శిగా వెంకటరామిరెడ్డి, మార్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా శ్రీరాం బృహస్పతి, తిప్పని శ్రీనివాసరావు, కట్టా శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జక్కిరెడ్డి మల్లారెడ్డి, ప్రసాద్, బిల్లా నాగేందర్, పారుక్, కార్యవర్గ సభ్యులుగా భరత్, ప్రేమ్‌కుమార్, కీసర సుధాకర్‌రెడ్డి, మల్లీడి లోకేశ్వరరావు, నాగేశ్వరరావు, నరేష్, రమేష్, గౌరవ సలహాదారులుగా బిల్లా సీతారామయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.

**పినపాక డివిజన్ ఎలక్ట్రాన్ మీడియా కమిటీ..**

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) పినపాక డివిజన్ ఎలక్ట్రాన్ మీడియా కమిటీ నూతన అధ్యక్షులుగా తోడేటి సతీష్, కార్యదర్శిగా పంపన రమేష్‌లను ఎన్నుకున్నారు. నూతన గౌరవ అధ్యక్షులుగా శ్రీహరిబాబు, కోశాధికారిగా అడికొప్పుల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా సత్యంబాబు, కార్యదర్శులుగా గుర్రం రవి, బొల్ల రవికిరణ్, మేళ రమణారెడ్డి, సభ్యులుగా జిన్న ఉపేందర్, రాము, దేశబోయిన ఎల్లారావు, ఎండి యాకూబ్‌పాష, రాజశేఖర్, బెల్లి శ్రీను, రవి, ముద్దంగుల రవీందర్, గోపి, బట్టమేకల చందు, పెరల శ్రీనులను ఎన్నుకున్నారు.

## ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలి

### -మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3:*



ప్రతి సింగరేణి కార్మికుడు రక్షణ నియమాలు పాటిస్తూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికే ప్రాధాన్యత ఇవ్వాలని సంస్థ బాగుంటేనే అందరం సంతోషంగా ఉంటామని సంస్థ ప్రగతికి ప్రతి ఒక్కరం పాటుపడాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఓసీని సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో మాట్లాడారు. ప్రమాదరహిత సంవత్సరంగా తీర్చిదిద్దడానికి ప్రతి కార్మికుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రయ్య, ఇంతియాజ్‌పాష, సాగర్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

గత ఆరు నెలలుగా ఇంటి స్థలాల కోసం వరద బాధితులు, నిరుపేదలు కొనసాగిస్తున్న ఆందోళన ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. మంగళవారం మండలంలోని కృష్ణసాగర్ అడవిలో చేస్తున్న వరద బాధితుల ఆందోళన శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆవునూరి మధు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్థిక సహాయం రూ.10000, ప్రత్యేక ప్యాకేజీ వెయ్యికోట్లు ప్రకటించి మెరక ప్రాంతంలో స్థలం సేకరించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇస్తానని హామీని విస్మరించారని పేర్కొన్నారు. ఆరు నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు చర్యలు చేపట్టలేదని ఎద్దేవా చేశారు. వరద బాధితులు ఆందోళన శిబిరంలో దీక్షలో కొనసాగిస్తూ 437/1 సర్వే నెంబర్ గత ప్రభుత్వ భూమిలో గుడిసెలు నిర్మించుకుని ఉంటున్న క్రమంలో ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వం బాధితులుకు స్థానిక ప్రజల మధ్య ఘర్షణ సృష్టించి, శాంతి భద్రత సమస్యగా చూపి, పేదలను వెళ్ళగొట్టడానికి పథకం పన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సురేందర్, కుంజ కృష్ణ, బండ్ల వెంకటేశ్వర్లు, రాము, వైయస్‌రెడ్డి, వెంకన్న, పాల్గొన్నారు.

## కార్బన్ క్రెడిట్ ప్రాజెక్టులో జీకేఎఫ్‌తో ఒప్పందం కుదురుచుకున్న స్మార్ట్ ఆర్గనైజేషన్

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



పర్యావరణాన్ని పరిరక్షిస్తూ రైతులకు అదనపు ఆధాయంగా కార్బన్ క్రెడిట్ ప్రోత్సాహకాలను అందించే ఉద్దేశంతో తెలుగు రాష్ట్రాల్లో కార్బన్ క్రెడిట్ ప్రాజెక్ట్ మీద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంజనాపురం గ్రామంలో గల ది పయనీర్ అసోసియేషన్ వారి నేతృత్వంలో ఏర్పాటు చేయబడిన జీకేఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ సంస్థ పని చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. అందులో భాగంగా మంగళవారం విజయనగరం జిలాల్ల వాస్తవ్యులైన స్మార్ట్ ఎన్జీవో అధ్యక్షులైన సింహాచలం, మిగతా ఎన్జీవోల సంఘం అధ్యక్షులు రామకృష్ణ, వేణుగోపాలస్వామి, చక్రధర్‌రావు, శ్రీహరి, జీకేఎఫ్ ఆఫీస్‌ను సందర్శించి కార్బన్ క్రెడిట్ మీద ఉన్న తమకున్న సందేహాలను నివృత్తి చేసుకుని, రైతులకు ఎంతో లబ్ధి చేకూర్చే ఈ ప్రాజెక్టు అందరికీ ఉపయోగకరమని, పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, రైతులకు అదనపు ప్రోత్సాహలు అందుతాయని, బలంగా నమ్ముతూ వారు కూడా ఈ ప్రాజెక్టులో భాగస్వాములు అవుతామని తమ ప్రాంతాల్లో ఉన్న రైతులను కూడా ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తామని, సంస్థతో ఒప్పందాలు చేసుకున్నారు. సంస్థ అధ్యక్షులు ఎస్‌కే.ఎం.పాషా, సభ్యులు లక్ష్మీనారాయణ, నరసింహారావు, లలిత పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రచిత్రి సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ములకపాడు సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఆపార్టీ మండల కో కన్వీనర్ కంచెర్ల సింహాద్రి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో బహుజన సమాజం బీసీ, ఎస్‌టీ, ఎస్‌సీ మహిళాలు విద్యావంతులు అవడానికి సావిత్రిబాయి పూలే కృషి ఫలితమన్ని ఆయన అన్నారు. ప్రభుత్వాలు విద్యాను ప్రైవేటు పధం చేయడాని ఆయన కండించారు. ఎస్.వెంకటరాజు, కె.సాగర్ పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వవిప్ రేగా

*అశ్వాపురం,జనవరి 03,(ప్రభాతవార్త.*



మండలంలోని 43మంది లబ్దిదారులకు మ ంగళవారం ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.మంగళవారం మండలకేంద్రంలోని రైతువేదికలో సర్పంచ్ బానోత్ శారద అధ్యక్షతన జరిగిన చెక్కుల పంపిణీ కార ్యక్రమంలో రేగా మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకాలు పేదింటి ఆడపడుచులకు గొప్పవరమని,దేశానికే ఆదర్శమని తెలిపారు. సంక్షేమపథకాల అమలులో తెలంగాణ దేశంలోనే ప్రథమస్థానంలో వుందని,గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లు,ప్రసవానంతరం కేసీఆర్ కిట్లు,సంక్రాంతి తర్వాత స్వంత స్థలంలో ఇండ్లు నిర్మంచుకునేవారికి ప్రభుత్వం మూడు లక్షల రూపాయల ఆర్ధికసాయం చేయనున్నట్లు తెలిపారు.దళితబంధు ద్వారా దళితులు ఆర్ధికంగా ఎదుగు తున్నారని,రానున్నరోజుల్లో మరింతమందికి దళితబంధు వర్తింప జేయనున్నట్లు తెలిపారు.ఈ కార ్యక్రమంలో వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,తహశీల్దార్ వి సురేష్‌కుమార్,ఎంపీడీఓ వరప్రసాద్,లబ్దిదారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేద్దాం

### -వీడియోకాన్ఫిరెన్స్‌లో తన్నీరు హరీష్‌రావు

### -పాల్గొన్న ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3:*



ఈ నెల 18 నుంచి జరగనున్న కంటి వెలుగు కార్య క్రమాన్ని విజయవంతం చేద్దామని రాష్ట్ర వ్యాప్తంగా 2వ దశ కంటి వెలుగు ప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని రాష్ట్ర ఆర్ధిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఆయన మంగళవారం హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా కంటి వెలుగుపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొన్నారు. ప్రతి గ్రామపంచాయతీ వార్డు కేంద్రంగా ఎక్కడికక్కడే కంప్యూటర్ల ఏర్పాటు, కంటి పరీక్షలు తదితర అంశాలపై టెలికాన్ఫిరెన్స్‌లో చర్చించారు. అనంతరం ప్రభుత్వ విప్ రేగా మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరిని గ్రామపంచాయతీ అధికారులు, నేతలు, ప్రజాప్రతినిధులు ఇంటికి వెళ్లి కంటి వెలుగు కార్యక్రమం దగ్గరకి తీసుకువచ్చి పరీక్షలు చేయించాల న్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు సమన్వ యంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 18 నుండి కంటి వెలుగు ప్రారంభం కాబోతుందని ఆయన తెలిపారు.

## పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించాలి

### డీడబ్ల్యూవో స్వర్ణలతలెనీనా

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3:*

పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టిక ఆహారం అందించాలని డీడబ్ల్యూవో స్వర్ణలతలెనీనా అన్నారు. ఆమె మంగళవారం మణుగూరు పట్టణంలోని శివలింగాపురం చిల్డ్రన్స్ హోం సందర్శించి పరిశీలించారు. అనంతరం పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలకు స్వీట్లు, పండు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. తొలుత ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. సీడీపీవోలు జయలక్ష్మి, ప్రమీల, సలోమి, మంగతార, కనకదుర్గ, మణుగూరు ప్రాజెక్టు సూపర్‌వైజర్లు జీ.సుశీల, జి.పద్మ, కె.సరోజినీ పాల్గొన్నారు.

## టిఎల్ఎం మేళా

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలో మండల స్థాయి టిఎల్ఎం మేళా ఎంపీపీఎస్ బూర్గంపహాడ్ నందు మండల విద్యాశాఖ అధికారి ఎస్.సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేళాకు ముఖ్యఅతిథిగా మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ప్రారంభోత్సవం చేశారు. అన్ని పాఠశాలల టిఎల్ఎంలను సందర్శించి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ మేళాలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారు తయారు చేసినటువంటి టిఎల్ఎం విశ్లేషించారు. మండల స్థాయిలో ప్రతి సబ్జెక్ట్ నుండి ఐదు బెస్ట్ ప్రాక్టీసెస్‌ని జిల్లా స్థాయికి పంపించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ సర్పంచ్ సిరివరపు స్వప్న, మండల నోడల్ ఆఫీసర్ టి.రమా, జిల్లా సేక్టోరియల్ ఆఫీసర్స్ నాగరాజు, శేఖర్, సైదులు, అన్ని కాంపెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాదరక్షణలు వితరణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

మండల పరిధిలోని వైట్‌నాగరం గ్రామానికి చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భద్రాచలం పట్టణానికి చెందిన సాధన పబ్లిక్ స్కూల్ యాజమాన్యం మంగళవారం పదరక్షలు పంపిణీ చేశారు. సాధన పబ్లిక్ స్కూల్ యజమాని రమేష్ బాబు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితంలో మంచి స్థానంలో స్థిరపడాలని ఆయన అన్నారు. పాఠశాల హెచ్‌ఎం కారంపూడి దశంబాబు, ఉపాధ్యాయులు ఆర్.మోహన్, ఎస్ఎంసీ చైర్మన్ వీ.సింగయ్య, మడోన పబ్లిక్ స్కూల్ కరస్పడెంట్ చక్రధర్, ఉపాధ్యాయులు మైకిల్, పలువురు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 14వ డివిజన్‌లో పలు కార్యక్రమాలు ప్రారంభోత్సవం

### మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 3, ప్రభాతవార్త :



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 14వ డివిజన్ కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలకు గేటు, డైనింగ్ హాల్ షెడ్యూల్ ప్రారంభోత్సవానికి మంగళవారం ఖమ్మం నగర మేయర్ నునుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఈశాన్యంలో గేటు, డైనింగ్ హాల్‌ను ప్రారంబించుకోవడం చాలా సంతోషకరమన్నారు. పాఠశాలకు గేటు ఏర్పాటు దాతలు గోవిందు, డైనింగ్ హాల్ షెడ్డు దాత బిక్షంలు ఎంతో పెద్దమనస్సు చేసుకొని పాఠవాల అభివృద్ధికి పోటిపడి దాతలు ముందుకు రావటం చలా సంతోషకరమన్నారు. విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్ట్, టరైలను అందించిన శ్రీను, రహీమ్‌ను మేయర్ అభినందించారు. అన్ని దానాలలో కల్లా విద్యాదనం గొప్పదన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసిమెలసి పాఠశాల అభివృద్ధి కొరకు సహకరిస్తున్న 14,15వ డివిజన్ పెద్దమనుషులందరికి ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, స్దానిక కార్పొరేటర్ కూరాకుల వలరాజు, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, సైదుబాబు, మల్లెల వెంకటేశ్వర్లు, స్కూట్ హెడ్‌మాస్టర్, ఎస్ఎంసీ చైర్మన్లు శ్రీనివాస్, కనయ్య, ఎర్రబోయిన గోవిందరావు, చెతుల నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ పగడాల మల్లేష్, కర్రీ కృష్ణ, సత్తి గోపాల్, మొర్రిమేకల కోటయ్య, రామనాథం, హేమంతరావు, బొమ్మగంటి లక్ష్మీ, నర్సయ్య, శేషయ్య, వెంకటయ్య, ఉపేందర్, జాన్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టిఎఫ్‌టిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌లు ఎమ్మెల్యేచే ఆవిష్కరణ

భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:




ఎస్‌టిఎఫ్‌టిఎస్ బృందం మంగళవారం భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్యకి నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు వారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు భావిభారత నిర్మాతుల అని, సమాజంలో అంతరాలను తొలగించడానికి ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయ్యాలన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలో పనిచేసే ఉపాధ్యాయులు ఏజెన్సీలో ఉన్నటువంటి సౌకర్యాలను వినియోగించుకుని మెరుగైన విద్య ప్రమాణాలు సాధించడంలో క్రియాశీలకంగా పనిచెయ్యాలని చెప్పారు. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుటకు అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్‌టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐనంపూడి జపాన్‌రావు, జిల్లా అధ్యక్షుడు కోండ్రు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

పాల్వంచ, జనవరి 3 - ప్రభాతవార్త:

చదువులతల్లి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని జ్ఞాన దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. స్వేరో జిల్లా అధ్యక్షుడు హరిబాబు ఆధ్వర్యంలో పాల్వంచ పాఠశాలలో విద్యార్థినులకు వ్యాసరచన, వక్తుత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. భారత మొదటి మహిళా విద్యావేత్త అమ్మ సావిత్రి భాయి పూలే వచ్చే వరకు భారతీయ సమాజంలో మహిళలకు మనుధర్మ శాస్త్రం చదువును నిషేదించి కేవలం పిల్లలను కనే యంత్రాలుగా వంటింటి బానిసలుగా ఉన్న కాలంలో మనుధర్మ శాస్త్రాని ధిక్కరించి మహిళలకు చదువు నేర్పి మహిళా హక్కుల కోసం నిలబడే వీరవనితలను తీర్చిదిద్దిన ధీరవనతి సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం తులసి, స్వేరోస్ నాయకులు పూర్ణ, నాగార్జున, పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లీం వివాహ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభం

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 3, ప్రభాతవార్త :

వివాహ విషయాలలో చోటు చేసుకుంటున్న అనేక రుగ్మతలను నివారించేందుకుగాను ముస్లీంల వివాహాలను సులువుతరం చేయాలని పలువురు మత పెద్దలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఖిల్లా సమీపంలో గల పెంటగడ్డ బజార్లో సోమవారం ముస్లీం వివాహ రిజిస్టేషన్ కార్యాలయాన్ని మత పెద్దలు ప్రారంభించారు. ముప్తి ఉబేదుల్లా సహబ్‌కాస్మీ, ప్రొపెసర్ జామియా హతోర (యుపి), ముప్తి అబూబకర్ సహబ్ ఖాసమి హైదరాబాద్,లు ముస్లీం వివాహ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రారంభించగా ముప్తీ ఆసిప్ అలీ ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఖాజీగా బాధ్యతలను స్వీకరించారు. అనంతరం సాయంత్రం ఖిల్లాలో గల మసీదులో పలువురు మత పెద్దలు ప్రత్యేక ఆహ్వానితులతో ముస్లీం వివాహలలో చోటు చేసుకుంటున్నా రుగ్మతలపై జరిగిన సభలో ముఖ్య అతిథులుగా హాజరైన వీరిద్దరూ ప్రసంగించారు. తొలుత ముప్తీ ఉబేదుల్లా సహాబ్ ఖాస్మీ మాట్లాడుతూ.... ముస్లీంలలో జరుగుతున్న వివాహాలను సరళీకృతం చేయాల్సిన బాధ్యత ఖాజీలపై ఉందని, దీనిపై దృష్టిసారించి పనిచేయాలని సూచించారు. అదే విధంగా అనవసరపు భారీ ఖర్చులు చేయకుండా నిరాడంబారంగా వివాహాలు జరిగేలా ఖాజీలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముస్లీం సముదాయంలో అవగాహన కల్పించాల్సిందిగా ఖాజీలను కోరారు. ముప్తీ అబుబాకర్ సహాబ్ ఖాసీం మాట్లాడుతూ.... ఒకరి బాధ్యతలను మరోకరు గుర్తుతెరిగి ప్రవర్తిస్తే సమస్యలు ఉత్పనం కావని, విడాకులు వంటి ఆలోచనలు రావని తెలిపారు. ముప్తి ఆసిప్ అలీతో పాటు ముకప్టీ ఉబేదుల్లా సామాబ్ ఖాస్మీ, ముక్తి అబకర్ సాహాబ్ ఖాస్ మీలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలు మసీదులకు చెందిన పండితులు పలువురు మత పెద్దలు హజరైయ్యారు.




## ఎస్‌బిఐటీలో ఘనంగా సావిత్రిబాయిపూలేజయంతి వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, జనవరి 3, ప్రభాతవార్త :



స్దానిక ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ గుండాల కృష్ణ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కశాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రీ మాట్లాడుతూ... పూలే మొట్టమొదటి మహిళా అద్యాపకురాలిగా ఉండి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం మహిళల అభివృద్ది కోసం కృషి చేసిందని కొనియాడారు. అదే విధంగా ఆమె సత్య సోదక్ సమాజ్ నెలకొల్పి బాల్య వివాహాలకు సతీ సహగమనం, ముడాచారాలకు వ్యతిరేకంగా సమాజాన్ని జాగృత పరిచారని తెలిపారు. ఆమె ఆశయ సాధనకు ప్రతీ మహిళా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు మహిళ అద్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా॥ గంధం శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్లు డా॥ జి ఎవీవీ శివప్రసాద్, డా॥ సుభాష్‌చందర్, ప్రవీణ్‌కుమార్‌లతో పాటు పలువురు హెచ్ఒడిలు, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్,ఇంజనీరింగ్ విజిట్‌లో 3వ డివిజన్‌లో పర్యటన

### మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 3, ప్రభాతవార్త :

మున్సిపల్ కమిషనర్ శానిటేషన్, ఇంజనీరింగ్ విజిట్‌లో భాగంగా 3వ డివిజన్‌లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ మిషన్ భగీరథ పైప్ లీజేజ్‌లను, పంపు కనెక్షన్ ఎవరెవరికి లేదో...? అడిగి తెలుసుకోన్నారు. వాటర్ లైన్‌మ్యాన్‌ని పిలిచి దానికి గల కారణాలను అడిగారు. ఆ సమస్యలను త్వరగా పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ వాళ్ళని ఆదేశించారు. అదే డివిజన్‌లో నిర్మాణం జరిగినటువంటి డ్రైనేజ్‌లని పరిశీలించి వాటి క్వాలీటీని పరిశీలించారు. నీళ్ళు ఎక్కడ ఆగకుండా పోయేలా నిర్మించారా...? లేదా అనేది పరిశీలించారు. 14,15వ డివిజన్‌లో పర్యటించి అక్కడ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకోన్నారు. తడి చెత్త, పొడి చెత్త సేకరించడానికి ట్రాక్టర్, ఆటో వస్తున్నదా...? అని అడిగి తెలుసుకోన్నారు. ఎఈ సతీష్, ఎస్సై శంకర్, కార్పొరేటర్స్ అండ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






# తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థుల మేధోసంపత్తిని పెంపొందించాలి

*అశ్వాపురం,జనవరి 03,ప్రభాతవార్త.*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన (ఫౌండేషనల్ లిటరసీ న్యూమెరసి)తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థుల మేధోసంపత్తిని పెంపొందించాలని ఎంపీపీ ముత్తినేని సుజాత అన్నారు. మంగళవారం ఆమె మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన తొలిమెట్టు కార య్రక్రమంలో మండలంలోని 37ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల నుండి 104మంది తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులలో ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోధనో పకరణాలను జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, మల్లెలమడుగు సర్పంచ్ కోడి క్రిష్ణవేణి, ఎంపీటీసీ బేతం రామకృష్ణ,మండల పరిషత్ కో



ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్,ఎస్ఎంసీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న,ఎంఈఓ వీరస్వామి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ యదు సింహరాజు, సీతారామపురం, అశ్వాపురం, మల్లెలమడుగు ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, శ్రీనివాసరావు, ప్రేమ్‌సాగర్ సందర్శించారు. అత్యుత్తమంగా రూపొందించిన ప్రదర్శనలు- తెలుగులో పీఎస్ మొండి కుంట, కట్టంవారిగూడెం, ఆంగ్లంలో పీఎస్ చింతిర్యాలగూడెం, బంజర నెల్లిపాక, గణితంలో యుపీఎస్ అమ్మగా రిపల్లి, జగ్గారం, పరిసరాల విజ్ఞానంలో పీఎస్ చింతిర్యాల, యుపీఎస్ అమ్మగారిపల్లి ఉపాధ్యాయులకు సర్టిఫి కెట్లను, మెమొంటోలను ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ చేతులమీదుగా అందజేశారు.

## ఏటిప క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీపీ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ఏటిప టిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కరకగూడెంలో రేగా కాళిక మంగళవారం ఆవిష్కరించారు.కరకగూడెం జిల్లాపరిషత్ పాఠశాలలో జరిగిన ఏటిప 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏటిప మండల అధ్యక్షులు మలకం కుమార స్వామి,ప్రధాన కార్యదర్శి పి మోహన్‌రావుతో కలిసి ఆమె క్యాలెండర్‌ను ఆవిష్కరించి,ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఏటిప సంఘం సభ్యులు తిరుమల రావు,అశోక్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాయి పూలే జయంతి

*అశ్వాపురం,జనవరి 03,ప్రభాతవార్త.*



భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు,సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం అశ్వాపురంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయడు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకోసం,బాలికల విద్య,సామాజిక దురాచారాలను రూపుమాపడం కోసం ఆమె చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు.ఆమె జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవకు,దేశాభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయినిలు జ్యోతి, గీత, పల్లవి, ఫాతిమా,ఉషశ్రీ,కవిత,రుదా విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మణుగూరు ఉపాధ్యాయుడికి జాతీయ అవార్డు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3:*



మణుగూరు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న వివి కోటేశ్వరరావు విద్య, సాహిత్య రంగాల్లో చేస్తున్న విశేష కృషిని గుర్తించి తెలుగు తేజం జాతీయ విశిష్ట సేవా పురస్కారం 2023కు ఎంపిక చేసినట్లు మదర్ థెరిస్సా సాహితీ వేదిక జాతీయ అధ్యక్షురాలు మమతారెడ్డి ఆహ్వానం పంపినట్లు మంగళవారం ఆయన తెలిపారు. ఈ నెల 8న నల్గొండలోని రాజరాజేశ్వరీ ఫంక్షన్ హాల్ నందు పురస్కారం అందజేయనున్నట్లు, ఈ అవార్డుకు వివి కోటేశ్వరరావు ఎంపిక కావడం పట్ల ఆయనకు మణుగూరు ఎంఈవో వి.వీరస్వామి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగశ్రీ, శ్రీలత, రామనాగశర్మ, పటేల్ లక్ష్మీనారాయణలు అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల భవితకు 'తొలిమెట్టు'

*కరకగూడెం,ప్రభాతవార్త:*




కరకగూడెం జిల్లాపరిషత్ పాఠశాలలో మంగళవారం తొలిమెట్టు మండల స్థాయి మేళా కార్యక్రమాన్ని మండల నోడల్ అధికారి జి.మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ మేళాకు మండలంలోని 25 పాఠశాలలు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమానికి ఎంపీపీ రేగా కాళిక,సర్పంచ్ ఊకే రామనాథం ముఖ్య అతిధులుథగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తొలిమెట్టు అనేది తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపు,గుణాత్మకమైన మార్పు కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం,విద్యార్థులు కనీస సామర్థ్యాలను సాదించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రూపొందించారని అన్నారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కనీస సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశించిన తొలిమెట్టు కార్యక్రమం విజయవంతానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీపీ రేగా కాళిక అన్నారు. మండల విద్యాశాఖ అధికారి వి.వీరస్వామి, కాంప్లెక్స్ ఉపాద్యాయులు,యమ్ రాజా,సీహెచ్ సరిత,ఉపాద్యాయలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## పెరిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3:*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతుల మీదుగా మంగళవారం పురగిరి క్షత్రియ పెరిక సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ఎన్ రాజ్ ప్రజాపతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3:*

ఎస్సై, కానిస్టేబుల్ ప్రధాన పరీక్షకు బీసీ స్టడీ సర్కిల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షకు సంబంధించి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ తెలిపారని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ఎన్ రాజ్ ప్రజాపతి తెలిపారు. ఆయన మంగళవారం మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని వైరా రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్‌లో బీసీ వెల్ఫేర్ ఆఫీసు పక్కన గల బీసీ స్టడీ సర్కిల్ సెంటర్ ఖమ్మంలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు అవవశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులు బీసీ స్టడీ సర్కిల్ వెబ్‌సైట్ నుండి ధరఖాస్తులు డౌన్‌లోడ్ చేసి అవసరమైన పత్రాలు జత చేసి కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు.

## మండల వైద్యాధికారిణిగా బాధ్యతలు స్వీకరించిన సంకీర్తన

*అశ్వాపురం,జనవరి 03,ప్రభాతవార్త.*



మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణిగా మంగళవారం డాక్టర్ సంకీర్తన బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ వైద్యాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న మణికంఠరెడ్డికి జిల్లా కేం ద్రంలో ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.ఇటీవల ప్రభుత్వం చేపట్టిన వైద్యుల నియా మకాల్లో సంకీర్తనకు ఇక్కడ స్థానం దక్కింది.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన డీడబ్ల్యూవో స్వర్ణలత లెనీనా

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3:*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం డీడబ్ల్యూవో స్వర్ణలతలెనీనా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐపవర్ కమిటీ వేతనాలు అమలుకు ఒత్తిడి చేయాలి


*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3:*

ఐపవర్ కమిటీ వేతనాలు, ఏరియర్స్ అమలు కోసం వేజ్‌బోర్డు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) మణుగూరు బ్రాంచి కార్యదర్శి ఎండి గౌస్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కలకత్తాలో జరుగుతున్న వేజ్‌బోర్డు సమావేశాల్లో జేబీసీసీఐ సంఘాలు ఐపవర్ వేతనాల కోసం ఒత్తిడి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమృతరావు, రమేష్, లక్ష్మీ, వెంకన్న, తిరుపతమ్మ, సైదులు, రెడ్డి, భద్రం, రవి, వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందులో బోధనాభ్యసన సామగ్రి మేళా

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇల్లెందు పట్టణంలోని బాలికోన్నత పాఠశాల ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ



పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన బోధనాభ్యసన సామాగ్రిని లోకాస్ట్, నోకాస్ట్‌తో సృజనాత్మకంగా,



సులభంగా, సరళంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తయారీ చేశారు. టీఎల్ఎం మేళాను పలు



పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించి తయారీ చేసిన విధానాన్ని మెచ్చుకున్నారు. ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎంఈవో రాంసింగ్, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి,



నోడల్ ఆఫీసర్ టీవీఆర్ఎన్ స్వామి, అన్ని పాఠశాల కాంప్లెక్సుల ప్రధానోపాధ్యాయులు, ఆర్‌పీలు, అసిస్టెంట్ సెక్రటరీలు, మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒంటెదు పోకడ మానుకోండి-26న పాదయాత్రను జయప్రదం చేయండి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు భద్రాచలం శాసనసభ్యులు పోదేం వీరయ్య కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేయకుండా ఒంటెద్దు పోకడ పోతున్నాడని వెంటనే మాను కోవాలని జిల్లాలోని పలువురు కాంగ్రెస్ నాయ కులు అన్నారు. మంగళవారం టేకులపల్లిలో భూక్య దళ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు లక్కినేని సురేందర్‌రావులతో పాటు పలువురు మాట్లాడారు. జిల్లాలో గెలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వేరే పార్టీలోకి వెళ్లారని ఐన కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినలేదని ఖమ్మం ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని అన్నారు. జిల్లా డిసిసి అధ్యక్షుడు పోదేం



వీరయ్య పార్టీ కార్యకర్తలను సమన్వయం చేయడంలో విఫలమైయ్యారని అన్నారు. జిల్లా లోని పలు మండలాలల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులకు ఎలాంటి షోకాజ్ నోటిసులు ఇవ్వకుండా టేకులపల్లి మండలంతో పాటు కొన్ని మండలాలల్లో మండల అధ్యక్షులను మార్పిడి చేయడం సరైందికాదని అన్నారు. ఈ నెల 26తారీఖున కాంగ్రెస్ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి భద్రాచలం నుండి పాదయాత్ర ప్రారంభిస్తారని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్యకర్తలకు, అభిమాను లకు ప్రజలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శంకర్‌నాయక్, టేకులపల్లి మండల మాజి అధ్యక్షుడు గుండా నరసింహారావు, ములకలపల్లి అధ్యక్షులు పెటేటి నరసింహారావు, మణుగూరు గురిజాల గోపి, దమ్మపేట హరిబాబు, ఆశ్వారావుపేట చిన్న కేశవరావు, అన్నపురెడ్డిపల్లి బానోత్ భీముడు, ఎంపీటిసి ఊకే రామకృష్ణ, గుడిపూడి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలు సాధించాలి

**టేకులపల్లి,ప్రభాతవార్త:**
అణగారిన వర్గాల జాతుల అభ్యున్నతి కోసం శ్రమించిన సావిత్రిబాయి పూలే ఆశయాలు ఫలించాలని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి డి.బాలరాజు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం పీఆర్‌టియు ఆద్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ అవరణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డి. బాలరాజు, ఎంఈవో రాంసింగ్‌లు మాట్లాడుతూ సావిత్రి బాయిపూలేకు తోమ్మిదో ఎటానే వివాహం అయిన నిరక్షరాస్యతతో అడుగుపెట్టిన భర్త సహకారంతో తోలి ఉపాధ్యాయురాలుగా, ప్రధానోపాధ్యాయురాలుగా ఎదిగి మాతంగ్,మహార్ లాంటి అంటరానీ కులాలకు విద్యాబుద్దులు నెర్పిన మహిళ



ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని అన్నారు. మహిళలపై జరుగుతున్న ఎన్నో అన్యాయాలపై సావిత్రిబాయిపూలే ఉద్యమించారని, వితంతు వివాహాలు జరిపించడంలో ముందుండి ఉద్యమం నడిపారని, వితంతువులకు గుండు కోట్టింటే దురాగతాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు దురగతాన్ని నివారించే వరకు ఉద్యామాలు నిర్వహించిందని అన్నారు. సావిత్రిబాయిపూలే జీవితాన్ని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.ఆనంతరం పీఆర్టీయు నూతన



సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఏ.జగన్,ప్రధానోపాద్యాయులు యం.మంగీలాల్, జి. లక్ష్మణ్‌రావు, బి.భద్రు, పీఆర్టీయు జిల్లా ఉపాధ్యాక్షుడు టి.రవీందర్, జిల్లా అర్గనైజింగ్ సెక్రటరి బి.రమేష్, బిఎం విజయనిర్మల, కె.ప్రసాద్, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి జి.మోతిలాల్, టి. సర్కార్, కె.ప్రసాద్, బి.బాలు, రాజేష్‌ఖన్నా, పి.సమ్మయ్య, బాలాజీ, సత్యనారాయణ, సరస్వతి, మోహనరావు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఇల్లెందు చైర్మన్

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
నూతన సంత్సరంను పురస్కరించుకుని ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళి జిల్లా పాలనాధికారి అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఇల్లెందు పురపాలకాభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరినట్లు తెలిపారు.






## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు సింగరేణి పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయిపూలె జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు సావిత్రిబాయి పూలె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యారాణిగా మొదటి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎదిగి భారత విద్యా రంగ చరిత్రలో నిలిచారన్నారు. దేశ సామాజిక వ్యవస్థలైన వర్ణ వ్యవస్థలో అణచివేత అవమానం, మహిళల దాష్టికం నుంచి చైతన్యవంతమైన విద్యాదీప్తిగా ఎదిగి నేటి ఉపాధ్యాయలుకు ఆదర్శంగా నిలిచారన్నారు. దేశ ప్రగతికి ఎన్నో సంస్కరణలు విద్య ద్వారానే మహిళా సాధికారత సాధించవచ్చన్నారు. ప్రతి విద్యార్థి చదువులో ముందుండి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు నరసమ్మ, బొద్దుల శ్రీనివాసరావు, స్టాఫ్ సెక్రటరీ డి.మేరి, పద్మావతి, సీతామాలక్ష్మి, ధనలక్ష్మి, సురేష్‌బాబు, లక్ష్మినారాయణ, వీరన్న, వీరభద్రయ్య, రాజాగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చర్చించాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
కలకత్తాలో జరిగే జేబీసీసీఐ 11వ వేజ్ బోర్డు సమావేశంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చర్చించి మెరుగైన వేతన ఒప్పందం చేయాలని ఎస్‌సీసీడబ్ల్యుయు ఇఫ్టూ రాష్ట్ర నాయకులు రాయండ్ల కోటిలింగం డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్‌సీసీ డబ్ల్యుయు రాష్ట్ర కమిటి పిలుపులో బాగంగా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సింగరేణి కాంట్రాక్టు వర్కర్ల 18 రోజు సమస్యల సమ్మెపై చర్చించాలని కోరారు. పర్మినెంట్ గుర్తింపు సంఘాలు ఈ సమస్యల పరిష్కారం కై మేనేజ్‌మెంట్ పై ఒత్తిడి తీసుకోవాలని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## దామోదర్‌రెడ్డిని పరామర్శించిన మండల నాయకులు

**కామేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :**
ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని కామేపల్లి మండల జడ్పీటీసీ బానోతు వెంకటప్రవీణ్ కుమార్ నాయక్,తనగం పాడు సర్పంచ్ కేతినేని వేణు,పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య మంగళవారం



వరామర్శించారు. స్టార్ హాస్పిటల్‌లో మోకాలు శస్త్ర చికిత్స చేయించుకున్న దామోదర్‌రెడ్డిని వారు పరామర్శించారు. అనంతరం వారు టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# అలరించిన మండల స్థాయి టిఎల్ఎం మేళా

### తక్కువ ఖర్చులో విద్యార్థులకు ఎక్కువ అభ్యాసన:ఎమ్మెల్యే

*దమ్మపేట, జనవరి 3 (ప్రభాతవార్త):*
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస అభ్యసన సామర్ధ్యాలు పెంపొందించేందుకు తీసుకొచ్చిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా



బోధనోపకరణాలతో విద్యార్థులకు బోధించే(టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) కార్యక్రమాన్ని దమ్మపేట గిరిజన గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు టిఎల్ఎంమేళాను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 100 పాఠశాలల నుండి విద్యార్థులకు బోధించేందుకు తయారు చేసిన బోధనోపకరణాల ప్రదర్శను



ఆయన తిలకించారు. ఉపాధ్యాయులు బోధించే విధానాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ తక్కువ ఖర్చులో విద్యార్థులకు ఎక్కువ అభ్యసన అనుభవాలు విద్యార్థులకు కల్పించవచ్చని, విద్యార్థులకు బోధనోపకరణాల ద్వారా బోధించడం ద్వారా సులువుగా విద్యను నేర్చుకుంటారని త్వరగా అర్థమౌతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వారి యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని అన్నారు. అనంతరం భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండలంలోని మహిళా ఉపాధ్యాయులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందించిన బ్యాగ్‌లు, దుప్పట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు,



ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఎంఇఓ కీసర లక్ష్మి, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్ జగపతి, జిల్లా టిఎల్ఎం పరిశీలకులు నాగరాజు, సైదులు, గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్, సర్పంచ్‌లు ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లు, మడివి దుర్గ, బిఆర్ఎస్ నాయకులు యార్లగడ్డ బాబు, చామర్తి గోపి శాస్త్రి, అబ్దుల్‌జిన్నా, పలు కాంప్లెక్స్‌ల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు భావి తరాల దిశా నిర్దేశకులు: మెచ్చా

*అశ్వారావుపేట టౌన్, (ప్రభాతవార్త):*
భావి తరాల పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులే ఈ సమాజానికి దిశ నిర్దేశకులని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేట లోని మండల స్థాయి బోధన అభ్యసన సమాగ్రి మేళా కార్యక్రమంలో మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థులలో బోధన



మెళుకవలను మరింతసమర్థవంతంగా నిర్వహించే దుకు ఉపాధ్యాయులు తమ ఆలోచనలకు పదును పెట్టారని తద్వారా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ ఆవిష్కరణలు పాఠశాల స్థాయిలో సమర్ధవంతంగా నిర్వహించి విద్యార్థులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం మండల స్థాయికి పలు బోధన అభ్యసన



సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు.

**మహిళ ఉపాధ్యాయులకు సత్కారం:**
తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని అన్ని యాజమాన్య పాఠశాలల మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. నేటి ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళ టీచర్‌లను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలోనూ మరియు రాష్ట్ర స్థాయిలోనూ జరిగే బోధన అభ్యసన సామగ్రి ప్రదర్శనలో మండల స్థాయి నుండి మంచి ప్రతిభ కనబర్చి మండలానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం మండల పరిధిలోని ఆరు కాంప్లెక్స్‌ల ద్వారా ఎంపిక చేయబడిన 96 ప్రదర్శనల నుండి ఉత్తమ ప్రతిభ కనబర్చిన 20 పాఠశాలలను ఎంఇఓ పి కృష్ణయ్య ఆధ్వర్యంలో న్యాయ నిర్ణేతలు ఎంపిక చేయడం జరిగింది. జిల్లా నుండి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు సైదులు, నాగ రాజశేఖర్‌ల చేతుల మీదుగా జిల్లాకు ఎంపికైన 20మందికి మండల స్థాయి ప్రశంశా



పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసరావు, సిహెచ్ నర్సింహారావు, ఫణి కుమార్‌రెడ్డి, వెంకయ్య, హలావత్ హరిబాబు, తొలిమెట్టు ఆర్‌పిలు వీరేశ్వరావు, బాలాజీ, కట్టా మధు, సిఆర్‌పిలు సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు, హనుమంతు, నాగేశ్వరావు, రామరాజు, జ్యోతి, రాజు, సిసిఓ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యం



*దమ్మపేట రూరల్, (ప్రభాతవార్త):*
వచ్చే ఎన్నికలలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకొని, కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని టిపిసిసి కో ఆప్షన్ సభ్యురాలు వగ్గెల పూజిత అన్నారు. మంగళవారం ఇక్కడ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. యువత ప్రధానంగా రాజకీయాలలోకి రావాలని, కాంగ్రెస్ కు పూర్వ వైభవం తీసుకురావడంలో నావంతు కృషి శక్తివంచన లేకుండా చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు ఉన్నదంటూ వస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. వర్గాలనేది పార్టీలో పదవుల కోసమే తప్ప పార్టీ గెలుపునకు అవి ఆటంకం కాదన్నారు. తాత్కాలికంగా కొందరి నాయకులమధ్యన బేదాభిప్రాయాలు ఉన్నా పార్టీ అధిష్టానం మేరకు చిత్తశుద్ధితో పనిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా నన్నారు. 2009లో మా తాతా వగ్గెల మిత్రసేన ఈ నియోజకవర్గానికి మొట్ట మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నిక కాబడ్డారని, ఆయన పేరుకు ఏమాత్రం తలవొంపులు రాకుండా వచ్చే ఎన్నికలలో వగ్గెల బ్రాండ్‌ను ప్రజలలోకి తీసుకువెళతానన్నారు. అన్నపురెడ్డిపల్లిలోని అత్త గారింటి దగ్గర కూడా రాజకీయంగా ప్రజాభివానం పొందిన కుటుంబం కావడం తో చిన్న వయస్సులోనే రాజకీయం పై అభిరుచితో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాలలోకి వచ్చినట్లు తెలిపారు. సివిల్స్ కు సిద్దం అవుతూనే రాజకీయ అనుభవం సంపాదించుకున్నానని, ప్రజలు అవకాశం ఇస్తే అసెంబ్లీ సాక్షిగా ప్రజా సమస్యలపై గళం విప్పుతా నన్నారు. సీనియర్ రాజకీయ నాయకుల సల హాలు ,సూచనలు తీసుకుంటూ అందరిని కలుపు కు పోవడమే తనకు తెలిసిన రాజకీయ నీతి అన్నారు. అధిష్టానం నాపై నమ్మకంతో టిపిసిసి కోఆప్షన్ సభ్యురాలిగా పదవి ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో కార్యకర్తలను కలవడానికి ప్రతి ఇంటికి ఇంటింటి కార్యక్రమం ద్వారా చేరువవవుతానన్నారు.




## అక్షర జనని సావిత్రి బాయి పూలే



*అశ్వారావుపేట రూరల్, జనవరి 3 (ప్రభాతవార్త):*
విద్యా సిరి, అక్షర జనని అమ్మ సావిత్రి బాయి పూలే అని టిపిసిసి కోఆప్షన్ సభ్యులు వగ్గెల పూజ పేర్కొన్నారు. మంగళవారం భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రింగ్‌రోడ్ సెంటర్‌లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్త్రీల విద్యకై కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమ కారిణి, సమాజాన్ని మార్చిన ధీర వనిత, చైతన్య మూర్తి అని ఆమె గొప్పతనం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, పాండురంగ, బండారు మహేష్, అంకుల శ్రీను, దేవరకొండ శ్రీనాద్, శ్రీరాములు, మైనం రామకృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మెచ్చా



*అశ్వారావుపేట రూరల్, జనవరి 3 (ప్రభాతవార్త):*
అశ్వారావుపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2023 నూతన సంవత్సర సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆవిష్కరించారు. మంగళవారం ˇ ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యేను పాత్రికేయ సోదరులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మెచ్చా మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారుల, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కార మార్గాన్ని చూపే జర్నలిస్టుల పాత్ర సమాజంలో ఎంతో కీలకమని అన్నారు. ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల విషయాన్ని త్వరితగతిన పూర్తిచేసి ఈ నూతన సంవత్సరంలో వారికి అందజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. మండలాల వారీగా తహశీల్దార్‌లకు స్థల సేకరణకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, ఎస్ఐ కిషోర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తోకల హరీష్ గుప్త, కురిశెట్టి నాగబాబు, బిఆర్ఎస్ నాయకులు మందపాటి రాజమోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, తాడేపల్లి రవి, పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మిత్రులు పాల్గొన్నారు.

## జోనల్ క్రీడలకు పార్కలగండి ఆశ్రమవిద్యార్థులు ఎంపిక

*దమ్మపేట రూరల్ (ప్రభాతవార్త):*



బీహార్ రాష్ట్రంలో ఈ నెల 10 వతేదీనుండి వరుసగా 13 వతేదీ వరకు జరిగే జాతీయ స్థాయి గ్రామీణ క్రీడలకు పార్కలగండి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ విభాగంలో 10వ తరగతికి చెందిన రంజిత్ కుమార్ యు–16 విభాగంలో సంతోష్, యు 14 విభాగంలో ఎంపిక కాబడ్డారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.గోపాలరావు మాట్లాడుతూ పాఠశాల నుండి జోనల్ స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అలాగే వచ్చిన అవకాశాన్ని మరింత సద్వినియోగం చేసుకొని మంచి ప్రతిభ కనబరచాలని విద్యార్థులను కోరారు. అభినందనలు తెలిపిన వారిలో ఎటిడివో చంద్రమోహన్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మ, సర్పంచ్ సాగర్, బాబూరావు పిఇటి, డిప్యూటీ వార్డెన్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు




**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 3**

కారేపల్లిలోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర యంలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలనతో కార ్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేదం కోసం పూలే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడన్నారు 50కి మహిళా పాఠశాలలు స్తాపించి మహిళల అభు ్యన్నతికి, అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జయప్రకాష్, మోహన్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు




## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




**వైరా, జనవరి03,ప్రభాతవార్త:**

లయన్స్‌క్లబ్ వైరా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజాన్ని ప్రేమించు ప్రేమ స్వరూపిణి అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముకినత సాధ్యపడుతుందని, నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడునూతల బుచ్చిరామారావు, అబ్బూరి రమేస్, కొల్లా రాంబాబు, నూకల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో...

స్థానిక ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వరనయంలో క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, రచయిత్రిగా కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని అన్నారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, మజీద్, నాగలక్ష్మి, లత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

***ఐద్వా ఆధ్వర్యంలో...***

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి, సుందరయ్యనగర్, బిసి కాలనీ నందు మంగళవారం భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త, సామాజిక సేవకురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ దళితులు, బడుగు, బలహీన వర్గాల మహిళల చదువు కోసం 52 పాఠశాలలను ప్రారంభించిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్ళు చావా కళావతి, తాటి కృష్ణకుమారి, కొంగర లక్ష్మీకాంతమ్మ, గన్నమనేని విజయ, కొటేరు మాధవి, కొదుమూరు పద్మ, గన్నమనేని విజయ, కొటేరు మాధవి, కొదుమూరి పద్మ, గుండ్ల కళ్యాణి, రంగు శ్రీలత, చిట్టూరి ఉష, దోకుపర్తి వాసవి, తాతా నిర్మల, వల్లెపు నాగమణి, పూజిత, పావని, తపశ్రీ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాటంలో అమరులైన విక్రమ్



**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 3**

భూ పోరాటాల్లో ప్రజల పక్షనా నిలబడి తుదివరకు పోరాడిన ఆదివాసీ నాయకుడు విక్రమ్ అని సింగరేణి మండల ఎన్‌డి కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు కారేపల్లిలో మంగళవారం ఈనెల 11న మహబూబాబాద్ జిల్లా గూడురులో జరిగే బహిరంగసభకు సంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతు కూలీ సంఘం నాయకులు, మాజీ దళకమాండర్ విక్రమ్ తాను నమ్మిన సిద్దాంతం కోసం 25 ఏళ్లకు పైగా పోరాడారన్నారు. పోడు భూముల హక్కుల కోసంతో పాటు కూలీరేట్ల పెరుగుదల కనీసవేతనం చట్టం అమలుకోసం రాజీలేని పోరాటం చేసాడన్నారు ఈనెల 11న గూడూరులో స్థూప ఆవిష్కరణతో పాటు జరిగే బహిరంగసభకు భారీగా ప్రజలు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో కోయల శ్రీనివాస్, డి వీరు, వై జానకి, నరేష్, సురేష్, నరసింహారావు, నాగేశ్వరరరావు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 3**

సింగరేణి మండలం వెంకటియాతండాలో ఇటీవల మృతిచెందిన గుగులోతు పూల్‌సింగ్ కుటుంబాన్ని మండల బిఆర్ఎస్‌నేతలు, గ్రామ యువకులు పరామర్శించి బియ్యాన్ని వితరణగా అందజేసారు. పూల్ సింగ్ కుమారుడు కృష్ణ ,మంగ దంపతులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజ్మీర వీరన్న, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, లోహిత పౌండేషన్ వ్యవస్థాపకులు వెంకటియాతండా వార్డు సబ్యులు బానోతు బాలునాయక్, గ్రామశాఖ అధ్యక్షులు బానోతు బాస్కర్‌నాయక్, జర్పల జగన్‌నాయక్, కాం గ్రెస్‌పార్టీ ఎస్‌టిసెల్ మండల అధ్యక్షులు వాంకుడోతు గోపాల్‌నాయక్, జర్పల లాలు, బాబూలాల్, రాంసింగ్, బిచ్చానాయక్, సురేష్, ఆంగోతు కుమార్‌నాయక్, ప్రేమ్‌కుమార్, అఖిల్, మోహన్, రాజేష్, సిద్దార్ధ, నాగేశ్వరరరావు, మంక్యా, బాను,రవి ,శ్రీను, బాబూరావు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం: మున్సిపల్ చైర్మన్ జైపాల్




**వైరా, జనవరి03,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలో గల నాల్గో వార్డు ఫిషరీస్ కాలనీలో లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత షుగర్ టెస్ట్ క్యాంపును మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. ప్రజలందరూ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు టెస్ట్‌లు చేయించుకోవాలని, లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నడక శారీరకంగా శ్రమ కూడా అవసరమని, సైలెంట్ కిల్లర్‌గా మనిషిని దెబ్బ తీస్తుందని అన్నారు. షుగర్ వ్యాధి జాగ్రత్తలు తీసుకుంటే రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నాగేశ్వరరావు, షేక్ ఉద్దండు, షేక్ మీరా, చింతలపూడి వెంకటేశ్వరరావు, లయన్స్‌క్లబ్ నిర్వాహకులు, ఆర్ఎంపి పూర్ణకంటి దాసు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో అన్నప్రాసన వేడుక



**వైరా, జనవరి03,ప్రభాతవార్త:**

ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అదనపు ఆహారం తప్పనిసరిగా తినిపించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్ బీజాన్‌బీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అష్ణగుర్తి గ్రామ అంగన్‌వాడీ-1 సెంటర్ టీచచర్ రమాదేవి ఆధ్వర్యంలో అన్నప్రాసన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు వయసుకు తగనగ బరువు పెరగడానికి ఎత్తుకు తగనగ బరువు పెరగాలంటే సరైన పోషకాహారం ఇవ్వాలని తల్లులకు తెలియజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఇటుకల మురళి చేతుల మీదుగా చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అరుణకుమారి, ఆశా వర్కర్‌లు, అమృత గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## సామాజిక అవగాహనకు సాంఘీక శాస్త్రం ఎంతో అవసరం

**కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**

సామాజిక అవగాహనకు సాంఘీక శాస్త్రం ఎంతో అవసరమని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాశంకర్ అన్నారు.సాంఘిక అవగాహన లేకుండా సామాజిక అభివృద్ధి సాధ్యం కాదని అందుకే సాంఘిక శాస్త్ర పఠనం అవసరం కూడా తప్పనిసరని పేర్కొన్నారు.తెలంగాణ స్టేట్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ పరీక్షలను సర్పంచ్ అజ్మీరా రామదాసు నాయక్, పాఠశాల



కమిటీ చైర్మన్ అమిరిబోయిన తిరుపయ్యలు ప్రారంభిస్తూ ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్ధుల టాలెంట్‌ను బయటకు తీసుకువస్తాయని అన్నారు.అనంతరం గెలుపొందిన విద్యార్ధులకు ప్ర శం సా ప త్రా ల ను అందజేశారు.తెలుగు మీడియం నుండి జి.కీర్తిప్రియ జడ్పీహెచ్ఎస్ పాతలింగాల ప్రధమ బహుమతి సాధించగా, కె.విష్ణుప్రియ కెజీబీవి కామేపల్లి 2వ,బహుమతిని సాధించారు.ఇంగ్లీష్ మీడియం నుండి డి.శృతి జడ్పీహెచ్ఎస్ ఎంజెపల్లి 2వ,బహుమతి, ఎస్‌కె అతౌసలామ్ జడ్పీహెచ్ఎస్ కామేపల్లి సాధించి జిల్లా స్థాయికి ఎంపికైయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇ.కృష్ణానాయక్, బి.టంకు, ఇన్‌చార్జిగా వ్యవహరించగా ఉపాధ్యాయులు రమేష్, ధర్మానాయక్, మంజుల, శిరోమణి, కమల్, పుష్పలత, ఈర్యాలు సహకారం అందించారు.

## రంగురాళ్లబోడును పట్టించుకోండి

**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 3**

సింగరేణి మండలం అటవీప్రాంతంలోగల శివారుగ్రామమైన రంగురాళ్లబోడు గ్రామంలో సమస్యలను పట్టించుకోవాలని సామాజిక కార్యకర్త, సిపిఎం నాయకులు భూక్యా వీరభద్రం అన్నారు. కారేపల్లిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఈ గ్రామంలో ప్రజలు నివాసం ఉండటానికి ఇళ్లులేక ఇబ్బందులు పడుతున్నారని గత కొన్నేళ్లుగా తమ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు గ్రామంలో మౌలిక వసతులు కల్పించకుండా వారు సాగుచేస్తున్న భూములపై హక్కులు లేకుండా పలు కుటుంబాలు విద్య, వైద్యా ్యనికి దూరం అవుతూ కాలం గడుపుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుంటారని ఆ తరువాత సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసు_్తన్నట్లు చెప్పారు. అదికారులు ప్రజాసమస్యలను అవగతం చేసుకుని పక్కా ఇళ్ల నిర్మాణంతో పాటు పోడుభూములకు హక్కులు కల్పించటం, తాగునీటి సౌకర్యం అందుబాటులోకి తేవాలని సంక్షేమ పథకాలు పక్షపాతం లేకుండా అందించాలని అధికారులను కోరారు.

# ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం



కల్లూరు, జనవరి 3, ప్రభాతవార్త

జాతీయ మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ నగర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల నందు పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాళ్ళకు శాలువాలతో సత్కరించారు. అంబేద్కర్ వాది ఉబ్బన బాబురావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మహిళా ఉపాధ్యాయురాళ్ళు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళా వివక్షత తగ్గాలంటే ప్రతి మహిళ చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తమాల సురేష్, బీరవల్లి రాంబాబు, ఉబ్బన నాగరాజు, ఉబ్బన ప్రభాకర్‌రావు, బీరవల్ల శ్రీనివాసరావు, పెరుమాళ్ళ ముత్తయ్య, కెవి. వరకా రామారావు, బర్రె విజయ్‌కుమార్, మేకల రవి, రాయల రవి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పారా సీతారత్నం, పి. లక్ష్మి, కాంతకుమారి, నాగవేణి, మాణిక్యం, శ్రీదేవి, పద్మ, రాజేశ్వరి, విజయ, రాణి, నరసమ్మ, పార్వతి, శోభ, భానుప్రియ, జమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిని సన్మానించిన వైద్యాధికారులు



తల్లాడ, ప్రభాతవార్త, జనవరి 3

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు స్వీకరించిన వైద్యులు రత్నమనోహర్, ఎండి అల్తాఫ్‌లు ఎంపిపిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ రహదారి పక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి త్వరలో గుర్తింపురానుందని దానికి తగ్గట్టు ప్రజలకు వైద్యసేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌. బాస్కర్, సూపర్వైజర్ కొత్త పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.

## 6న మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి



తల్లాడ, ప్రభాతవార్త, జనవరి 3

ఈనెల 6న మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్‌ల పర్యటనను విజయవంతం చేయాలని ఎంఎల్‌ఏ సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేసారు. మంగళవారం మండల పరిధిలోని కుర్నవల్లి నుండి ఉమ్మడి దేవరపల్లి రోడ్, మల్లారం నుండి గంగదేవిపాడు వెళ్లే రోడ్డును పరిశీలించిన అనంతరం నాయకులతో సమావేశం నిర్వహించి రెండు రోడ్లకు మంత్రులు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో జనసమీకరణ చేయాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీను,జడ్పిటిసి దిరిశాల ప్రమీల, రెడ్డెం వీరమోహనరెడ్డి,సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, జీవిఆర్, డి వెంకటలాల్, పిఆర్ ఎఇ అశోక్, దూపాటి భద్రరాజు, సర్పంచ్ ఐలూరి లక్ష్మీ, ఎంపిటిసి కళావతి, అన్నెం కోటారెడ్డి, దిరిశాల దాసురావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.





## 101 రకాల పుష్పాలతో యాగం



తల్లాడ, ప్రభాతవార్త, జనవరి 3

తల్లాడలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం లక్ష్మి పద్మావతి అమ్మవార్ల సమేత దేవాలయంలో 101 రకాల పుష్పాలతో పుష్పాయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు పెద్దసంఖ్యలో పాల్గొని ఈ యాగాన్ని కనులార తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం శేషగిరిరావు, రెడ్డి సంక్షేమ సంఘం పెద్దలు దగ్గుల శ్రీనివాసరెడ్డి,కీసర వెంకటేశ్వరరెడ్డి, మునుసూరి అప్పిరెడ్డి, దగ్గుల నారాయణరెడ్డి, దగ్గుల భద్రారెడ్డి, కేతేపల్లి భాస్కరరావు, చిన్నస్వామి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, జనవరి 03, ప్రభాతవార్త:

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులువల్లభనేని పవన్ ఆధ్వర్యంలో 'సండ్ర సైన్యం' నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ సైన్యం మరింత బలోపేతమై రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, నాయకులు దొడ్డ శంకర్‌రావు, కౌన్సిలర్ అద్దంకి అనీల్, పర్వతనేనివేణు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ మట్టా జన్మదిన వేడుకలు

సత్తుపల్లి, జనవరి 03, ప్రభాతవార్త:

జిల్లా బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ వైద్యులు డా. మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు సత్తుపల్లి వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య సభ్యులందరూ కలిసి ఆయన స్వగృహంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. డా. మట్టాకు పూల మాలలు వేసి శాలువా లతో సత్కరించి కేక్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు నూతనంగా ఎన్నికైన వాసవి క్లబ్ అధ్యక్షులు పోకూరు కృష్ణ ప్రసాద్ ,ఉపాధ్యక్షులు గుడిమెట్ల ప్రసాద్, కోశాధికారి వనమా నరేష్‌లు మట్టా దయానంద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల అనంతరం డా.మట్టా ప్రభుత్వ ఆస్పత్రి రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మురికెట్టి సాంబశివరావు, కొత్తూరు కోటేశ్వర రావు, గంగిశెట్టి జగదీష్, ఒంటిపల్లి ఆదినారాయణ,ఆడప సత్యనారాయణ, చవ్వా సన్నీ, పోలిశెట్టి శివ కుమార్, మల్లూరు దిలీప్ దితరులు పాల్గొన్నారు.

**కిష్టారంలో డా. మట్టా జన్మదిన వేడుకలు :**

డా. మట్టా దయానంద్ పుట్టిన రోజు వేడుకలను కిష్టారం గ్రామంలో ఉప సర్పంచ్ కొలవనేని ధనుంజయ్, బీఆర్ఎస్ నాయకులు నరుకుళ్ల అప్పారావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అ లాగే వేంసూరు, మర్లపాడు గ్రామాలలో డా. మట్టా దయానంద్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరిపారు.




## మండల టీఎల్ఎం మేళా విజయవంతం



పెనుబల్లి, జనవరి 3, ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనోపకరణాల ప్రదర్శన కార్యక్రమం జట్పీహెచ్ఎస్ వియం. బంజర్ పాఠశాల నందు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంపిపి లక్కినేని అలెఖ్య, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, సీఐ హనోక్, ఎంపిడిఓ మహలక్ష్మి, తహశీల్దార్ రమాదేవి, సీఎంఓ రాజశేఖర్, ఎంఇఓ సీహెచ్. వెంకటేశ్వరరావు, మండల నోడల్ అధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రదర్శన హాళ్ళను ప్రారంభించారు. ప్రతి అంశం నుంచి 5 చొప్పున 20 బోధనోపకరణాలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంఈఓ, సీఎంఓ రాజశేఖర్ కార్యక్రమంలో పాల్గొన్న 150 మంది ఉపాధ్యాయులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బి. ప్రసాద్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎంలు బి. నరసింహారావు, పి. రమేష్, జి. శ్రీనివాసరావు, ఎం. నరసింహారావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, జట్పీహెచ్ఎస్ వియం. బంజర్ పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో టీఎల్ఎం మేళా విజయవంతమైనట్లుగా ఎంఈఓ తెలిపారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన అరుణోదయ విద్యార్థులు



పెనుబల్లి, జనవరి 3, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో స్థానిక అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులు సోమరాజు హేమంత్ అభిరామ్ (58/60) మొదటి బహుమతి, పాలెపు ధాత్రి సాహితి (57/60) ద్వితీయ బహుమతి సాధించి పరీక్ష ఏదైనా ఫలితం మాదే అంటూ మరొక్కసారి వారి సత్తా చూపించారు. మండల స్థాయిలో ఇంతటి ప్రతిభ కనబరిచి మొదటి, రెండవ స్థానాలను పొందిన విద్యార్థులను ఎంఇఓ సీహెచ్ వెంకటేశ్వరరావు, అరుణోదయ మెరిట్ స్కూల్ కరస్పాండెంట్ బి. శంకర్, ప్రిన్సిపాల్ వివి. ప్రసాద్, ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందించారు.

## సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శప్రాయం

పెనుబల్లి, జనవరి 3, ప్రభాతవార్త



మండల పరిధిలోని ముత్తగూడెం రవాణాశాఖ తనిఖీ కేంద్రం వద్ద సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళ విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, తొలి తరం మహిళా ఉద్యమకారిణి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, నరేష్ పాల్గొన్నారు.

# తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే





నేలకొండపల్లి, ప్రభాతవార్త:
మహిళలకు చదువు నేర్పేందుకు స్వచ్ఛందంగా స్కూల్ ప్రారంభించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి, సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే అని జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ వెల్లడించారు. మంగళవారం బైరవునిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటంకు ఆమె పూలమాల వేసి

ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు జయశ్రీని ఆపాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే, నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు ఎమ్మెల్సీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటంకు ఎమ్మెల్సీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నియోజకవర్గం ఇంఛార్జ్ వంగూరి ఆనందరావు, కో-ఇంచార్జ్ పగిడికత్తుల ఈదయ్య, బిసి సంఘం జిల్లా నాయకుడు కాసాని నాగేశ్వరరావు, అనాసాగరం మాజీ సర్పంచ్ చిలకబత్తిన వీరబాబు, ఎమ్మెల్సీ నాయకులు వడ్లమూడివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



నేలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:
ప్రతి ఒక్కరు చట్టాల పట్ల అవగాహన కల్గి ఉండాలని తహసీల్దార్ దార ప్రసాదు వెల్లడించారు. మంగళవారం మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సమగ్ర బాలల పరిరక్షణ పథకం క్రిందమండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ప్రసాదు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులుగా ఉన్నప్పుడు సమాజంలో అందరికి అవగాహన కల్గించే విధంగా పని చేయాలని ఆయన చెప్పారు. అప్పుడే బాలల పరిరక్షణ చేయగల్గుతామని ఆయన చెప్పారు. నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి మాట్లాడుతూ బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరు భాద్యతగా భావించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సిడిపివో బాలత్రిపుర

## ఇద్దరు వైద్యులు బాధ్యతలు స్వీకారం

నేలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:



బోదులబండ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఇద్దరు ప్రభుత్వ వైద్యులు భాద్యతలు స్వీకరించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో మేరకు డాక్టర్ ఎస్.గీత, డాక్టర్ కే.రాధాకృష్ణ భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బోదులబండ పిహెచ్‌సి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ పాఠశాలల అభ్యసన సామాగ్రి మేళ

నేలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:
ఈ నెల 4వ తేదీ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అనంతనగర్ వద్ద గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల పాఠశాల నందు మండల స్థాయి ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల అభ్యసన సామాగ్రి మేళ నిర్వహించనున్నట్లు నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి రాములు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ అభ్యసన సామాగ్రి మేళ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వైఎస్ఆర్ టీపీ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలుగా వద్దిరాజు లక్ష్మీ



తిరుమలాయపాలెం, జనవరి 3, ప్రభాతవార్త :
వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన వద్దిరాజు లక్ష్మిని జిల్లా పార్టీ మంగళవారం నియమించింది. పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు లక్కినేని సుదీర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చల్లా ప్రతిపారెడ్డి లక్ష్మీకి నియామక పత్రాన్ని అందించారు. లక్ష్మీ మాట్లాడుతూ.... మండలంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. పాలేరులో వైఎస్ షర్మిల గెలుపే లక్ష్యంగా మహిళలందరినీ కలుపుకొని పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆలస్యం రవి, జిల్లా కార్యదర్శి రావుల జగన్నాథరెడ్డి, కొత్త బాలాజీ, మండల అధ్యక్షులు వాలూరి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి అఆన్న బత్తుల కృష్ణ, మండల ఉపాధ్యాయులు ఆలేటి రాములు, మండల నాయకులు నాయిని పట్టాబి వీరాంజనేయులు, మర్రి రవీందర్‌రెడ్డి తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మళ్ళీ కందాలే కావాలంటున్న పాలేరు నియోజకవర్గ ప్రజలు



తిరుమలాయపాలెం,జనవరి 3, ప్రభాతవార్త :
మండల పరిదిలోని బచ్చోడు తాళ్ళచెరువు, తిమ్మకపేట, ఎర్రగడ్డ,కొక్కిరేని, ఎదుళ్ళచెరువు బాలాజీనగర్‌తండా చందుతండా, పిండిప్రోలు, తెట్టెలపాడు , బచ్చోడు, హాస్నాబాద్, మహమ్మదాపురం, జోగులపాడు గ్రామంలో మంగళవారం కందాళ ఉపేందర్‌రెడ్డిచే రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌నీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశ ప్రజలంతా చూస్తున్నారని, అలాంటి పాలన మా రాష్ట్రాలలో రావాలని వివిధ రాష్ట్రాల ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎలక్షన్‌లో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపు నల్లేరు మీద నడక అని పాలేరు నియోజకవర్గంలో ఏ కుటుంబంలో ఆపద వచ్చిన ఆదుకునే ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డిని పాలేరు నియోజకవర్గ ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే కందాల ఆవిష్కరించిన క్యాలెండబర్‌ని మండలంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యఓఉడు జక్కుల యాదగిరి గుజ్జా రామకృష్ణ, సందు రాజు, అంజయ్య, రామనబోయిన బుచ్చయ్య, అనపర్తి వెంకటేష్, బి గోపి, వివిధ గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.




## జూనియర్ కళాశాలలో ఎంసెట్ నీట్ జేఈఈ శిక్షణా తరగతులు



ముదిగొండ,జనవరి 2, ప్రభాతవార్త :
ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిట్టల్ ఐఏఎస్, ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాల మేరకు ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంసెట్ పీట్, జెఈఈ శిక్షణ తరగతులను జనవరి 2 నుండి ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ శిక్షణ తరగతులను 2నెలల పాటు కళాశాలలో శిక్షణ ఇచ్చి 2నెలలల తర్వాత జిల్లా వ్యాప్తంగా జరిగే సెలక్షన్ పరీక్షలో ఎంపికైన విద్యార్దిని విద్యారుధ్రలకు ఏప్రిల్, మే నెలలో ప్రత్యేక శిక్షణ ఖమ్మంలో ఇవ్వటం జరుగుతుందని, ఒకప్పుడు గ్రామీణ విద్యార్ధులకు అందుబాటులో లేని వైద్య, ఇంజనీరింగ్, సాంకేతిక విద్య ఇప్పుడు కళ్ళాశాలల సంఖ్య సీట్లు పెరగడం వలన అందరికీ అందుబాటులోకి వచ్చిందని ఆత్మవిశ్వాసంతో ప్రతి విద్యార్ధి నిరంతరం చదివితే తప్పకుండా ఉన్నత స్దానాలకు చేరుకోవచ్చుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ వాసిరెడ్డి శ్రీనివాస్ విద్యారుధ్రలను కోరారు. ప్రారంభించిన శిక్షణా తరగతులకు కో ఆర్డినేటర్ బోటనీ అధ్యాపకులు జె వెంకన్న వ్యవహరిస్తున్నారు.

## కాకరవాయిలో ఇందు సీడ్స్ క్షేత్ర ప్రదర్శన

తిరుమలాయపాలెం,జనవరి 3, ప్రభాతవార్త :
కాకరవాయి గ్రామంలో బీఎస్ఎఫ్ నున్ హెమ్స్ ఇందు సీడ్స్ వారు




మిర్చి తోటలో క్షేత్ర ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. కాకరవాయి గ్రామానికి చెందిన బానోతు శంకర్ అనే రైతు సుమారు 2ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేయగా ఆ తోటలో నున్ హెమ్స్ కంపెనీ వారు క్షేత్రప్రదర్శన నిర్వహంచారు. జిల్లా మేనేజర్ మంగపతిరావు రైతులతో మాట్లాడుతూ.... బీఎస్ఎఫ్ నున్ హెమ్స్ ఇందు సీడ్స్ మేలైన రకం మిర్చి తోటల్లో చీడపీడలను వైరస్ తట్టుకొని అతి తక్కువ సమయంలోనే పూత కాపు వచ్చి అధిక దిగుబడి సాధిస్తుందని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించి రైతులకు మేలు చేస్తుందని అన్ని నేలలకు సరిపడా మేలు రకం మిర్చి విత్తనమని అన్నారు. క్షేత్ర ప్రదర్శనను కాకరవాయి గ్రామం పరిసర ప్రాంత రైతులు బానోతు శంకర్ సాగు చేసిన పంటను రైతులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ నాలాజాల ప్రవీణ్, ఎండీవో అచ్చుత్‌రావు, నర్సింహారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎల్ఎం మేళానును ప్రారంభించిన ఎంపీపీ



ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :
మండల పరిధిలో జలగం నగర్ మండల ప్రజాపరిషత్తు కార్యాలయ ఆవరణంలో మండల స్థాయి టీఎల్ఎం మేళాను మంగళవారం ముఖ్య అతిథిగా ఎంపీపీ బెల్లం ఉమా వేణుగోపాల్ పాల్గొని ప్రారంభించారు. రూరల్ ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి వీరస్వామి ఆధ్వర్యంలో టీఎల్ఎం కార్యక్రమంలో పాల్గొని ఎంపీపీ ఉమా మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వంలో ప్రాధమిక విధ్యకు అధిక ప్రాధాన్యాత ఇస్తోందని అందులో భాగంగానే మన ఊరు మనబడి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత విద్య సులువుగా పాఠాలు అర్ధమయ్యేలా టీచింగ్ లెర్నింగ్ మేళా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తమశక్తి మేరకు నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్ధి మంచి సమాజాన్ని దేశానికి అందించాలని కోరారు. మద్దులపల్లి ప్రాథమికపాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు సుజాత, స్నేహలత, ఇండ్ల,పక్షులు, జంతువుల



రకాలు గురించి తయారు చేసిన మెటిరియల్ ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమాతో కలిసి సులభతర విద్య కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వీక్షించి సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అశోక్ కుమార్, రూరల్ మండల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక అభివృద్ధికి అత్యాధునిక సోలార్ వ్యవస్థ

**-రూ.2 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం**

**-ఆసక్తి చూపుతున్న పలు కంపెనీలు**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 3:*

తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను వినూత్న రీతిలో ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మరో అడుగు ముందుకు వేసి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పినపాక అభివృద్ధికి వినియోగించుకోబోతున్నారు. ఈ మేరకు మంగళవారం "ప్రభాతవార్త"తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. పినపాక అభివృద్ధి కోసం టీఎస్ జెన్కో ఉత్పత్తి చేస్తున్న విద్యుత్కు ప్రత్యామ్నాయంగా అత్యాధునిక సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ అవసరాలకు సదరు విద్యుత్ వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రూ.2 కోట్లతో మణుగూరు మండలం ప్రధాన రహదారితోపాటు పినపాక మండలం జానంపేట వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి సోలార్ విద్యుత్ ద్వారా వెలుగులు అందించేందుకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. దీంతోపాటుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఐటీఐ, కళాశాలలకు ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రభుత్వ ఖర్చును తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందుకు గాను త్వరితగతిన నిధుల విడుదలతోపాటు పనుల అనుమతులకు



ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయన్నారు. తమ ప్రతిపాదనకు అనుగుణంగా నాలుగు ప్రైవేటు సంస్థల నుండి మణుగూరు ప్రాంతంలో సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చినట్లు ఆయన తెలిపారు. 25ఏళ్ల కాలపరిమితితో సోలార్ ప్లేట్లు వినియోగంలో ఉండేలా ఒక కంపెనీ నుంచి ఇప్పటికే అనుమతులు కోరుతూ ధరఖాస్తులు వచ్చిందన్నారు. మరో 3 కంపెనీలు కూడా ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో తక్కువ ధరకు ఎవరు మెరుగైన వ్యవస్థను అందించగలిగితే వారికే పనులు అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీ ముత్యాలమ్మ వారికి ప్రత్యేక పూజలు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసి ఉన్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ వారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామ వాస్తవ్యులు తల్లూరి ఆదినారాయణ, సీతామహాలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన నూతన పట్టు వస్త్రాములతో, పూలమాలలతో ముత్యాలమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చుక్క గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన టీయుడబ్ల్యూజే ఐజేయు నాయకులు

**న్యూఇయర్ సందర్భంగా పుష్పగుచ్ఛంతో అభినందనలు**

**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి**

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 3, ప్రభాతవార్త :*



నూతన సంవత్సరం సందర్భంగా టీయుడబ్ల్యూజె ఐజేయు జర్నలిస్టు యూనియన్ నాయకులు ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు కట్టెకోల రామానారాయణ మాట్లాడుతూ.... నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి సంబంధించి మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. టీయుడబ్ల్యూజె ఐజేయు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్టు రవీంద్రశేషు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసరావు, ఖమ్మం నగర కమిటీ ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు, యూనియన్ నగర కమిటీ కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె మొహిద్దీన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏగినాటి మాదవరావు, ఖమ్మం ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు జనార్ధనచారి, మేడి రమేష్, నగర కోశాధికారి రాయల బసవేశ్వరరావు, వీడియోజర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు, జకీర్, విజయ్, ఫోటో జర్నలిస్టులు తాజ్ నోత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సింగరేణి ఆల్‌టైం రికార్డు డిసెంబర్ నెల ఒక్కటే

**- 67.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి**

**- ఉత్పత్తిపై 19 శాతం వృద్ధి**

**- రోజుకు సగటున 2.18 లక్షల టన్నుల బొగ్గు రవాణా**

**- సింగరేణీయులకు సీఎండి శుభాకాంక్షలు**

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

సింగరేణి ఆల్‌టైం రికార్డుగా డిసెంబర్ నెల నిలిచింది. ఒక్క నెలలోనే 67.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగగా, గత ఏడాది డిసెంబర్ నెల ఉత్పత్తిపై 19 శాతం వృద్ధి నమోదైంది. రోజుకు సగటున 2.18 లక్షల టన్నుల బొగ్గు రవాణాతో మారో ఆల్‌టైం రికార్డు. ఇదే ఒరవడితో వార్షికాంతానికి 34 వేల కోట్ల టర్నోవర్, అత్యధిక లాభాల దిశగా సింగరేణి చరిత్రలోనే నిలిచి ఈ ఏడాది అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేసినట్లైంది. రవాణా కూడా అదే రీతిలో కొనసాగింది. ఇకపై రోజుకు కనీసం 2 లక్షల 30 వేల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాల్సి ఉంది. అన్ని ఏరియాల జీఎంలతో మంగళవారం సింగరేణి సిఅండ్‌ఎండి ఎన్.శ్రీధర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ 2022 డిసెంబర్



నెలలో తన చరిత్రలోనే అత్యధిక నెలవారీ ఉత్పత్తిగా 67.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిందని, ఇది గత ఏడాది డిసెంబర్ నెలలో సాధించిన దానికన్నా 19 శాతం ఎక్కువన్నారు. సగటున రోజుకు 2 లక్షల 18 వేల టన్నుల బొగ్గు రవాణా జరిపి మరో ఆల్‌టైం రికార్డును కూడా నెలకొల్పిందని స్పష్టం చేశారు. మిగిలిన మూడు నెలల కాలంలో ఉత్పత్తి, రవాణా సాధించాలని ఛైర్మన్ ఎన్.శ్రీధర్ సింగరేణీయులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో సింగరేణి డైరెక్టర్లు, అడ్వైజర్లు, ఏరియాల జీఎంలతో ప్రగతిపై సమీక్షించారు. 2021 డిసెంబర్లో 56.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించగా, ఈ ఆర్థిక సంవత్సరంలోని డిసెంబర్లో 19 శాతం వృద్ధితో 67.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు. గత డిసెంబర్లో 37.37 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించగా, ఈ డిసెంబర్లో 24.47 శాతం వృద్ధితో 47 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా మిగిలి ఉన్న 80 రోజులు చాలా కీలకమని, రోజుకు కనీసం 2.30 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాల్సి ఉంటుందన్నారు. తద్వారా సింగరేణి ఈ ఆర్థిక సంవత్సరంలో చరిత్రలోనే అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా నమోదు చేయనున్నామని సీఎండి వెల్లడించారు. తద్వారా అత్యధికంగా 34 వేల కోట్లకు పైబడి టర్నోవర్, అత్యధిక లాభాలు ఆర్జించే అవకాశాలున్నాయని తెలిపారు. ప్రస్తుతం మణుగూరు, కొత్తగూడెం, రామగుండం రీజియన్, అడ్రియాల ప్రాజెక్టుల నుంచి గరిష్ట స్థాయిలో బొగ్గు రవాణా జరగడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అన్ని ఏరియాలు ఇదే ఒరవడితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమావేశాన్ని ప్రారంభిస్తూ సింగరేణీయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎస్ చంద్రశేఖర్, డైరెక్టర్ (ఫైనాన్స్), ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) ఎన్.బలరాం, డైరెక్టర్ (ఇఅండ్ఎం) డి.సత్యనారాయణరావు, ఈడీ కోల్ మూమెంట్ జె.ఆల్విన్, అడ్వయిజర్ మైనింగ్ డిఎన్ ప్రసాద్, అడ్వయిజర్ ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎం.సురేష్, జనరల్ మేనేజర్ (పిండ్‌పి) సిహెచ్ నరసింహారావు, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) కె.సూర్యనారాయణ, ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు, ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం (ఇఅండ్ఎం) జి.ప్రభాకరరావు, ఏజీఎం (ఐఈడి) ఎం.గిరిధరరావు, ప్రాజెక్టు అధికారులు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## వసతిగృహంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

*భద్రాచలం,క్రైం ప్రభాతవార్త:*



బిసి బాలికల వసతిగృహం భద్రాచలం నందు మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి బాలికల వసతిగృహం సంక్షేమ అధికారి పి.అపర్ణ మాట్లాడుతూ.. భారతదేశంలో స్త్రీ జ్ఞానోద్ధరణకు అలుపెరగని కృషి చేసిన ఘనత సావిత్రిబాయి పూలేదని, ఆమె సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, నిమ్న కులాల అభ్యున్నతి కోసం కృషి చేసిన ధీరవనిత అని కొనియాడారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానం కోసం కష్టపడి చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు

**-సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి ఆదర్శం**

*భద్రాచలం ప్రభాతవార్త:*

భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని, రచయిత్రి నిమ్న వర్గాల అభివృద్ధికి కృషిచేసిన సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ నందు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 22 మంది మహిళ ఉపాధ్యాయునిలకు ఆర్యవైశ్య మహాసభ



అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్, ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళిల చేతుల మీదుగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చారుగుళ్ళ శ్రీనివాస్, కొప్పుల మురళీలు, ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీల పట్ల, నిమ్న వర్గాల పట్ల నిరాశా, నిస్పృహాలు, వివక్ష విపరీతంగా ఉన్న రోజుల్లో జ్యోతిబాయి పూలే, సావిత్రి పూలే దంపతులు సమాజానికి చేసిన సేవ నేటికి ఆదర్శంగా ఉందని అన్నారు. ముఖ్యంగా తన భర్త ఇచ్చిన సహకారంతో సావిత్రి పూలే సమాజంలోని స్త్రీలందరికీ చదువు నేర్పించాలని ఉపాధ్యాయురాలిగా మారి ఎన్నో ఇబ్బందులను లెక్కచేయకుండా మనోధైర్యంతో సంకల్ప బలంతో ఈ దేశంలో బడుగు, బలహీన వర్గాలకు విద్య నేర్పిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు జి.సుభాషిని, టి.డిసమ్మ, సిహెచ్.సత్యవేణి, పి.భాగ్యలక్ష్మి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.